



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 7 జూన్ 2025 పేజీలు 14


## భూభారతి చట్టంతో పెండింగ్ భూసమస్యలన్నింటికి పరిష్కారం

- ధరణి పోర్టల్‌తో రాష్ట్రవ్యాప్తంగా భూసమస్యలు పెరిగి రైతు కుటుంబాలు అవస్థలు పడ్డాయి
- రైతుల ఇబ్బందులను దూరం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి ఆర్ఓఆర్ చట్టాన్ని అమలులోకి తెచ్చింది
- రెవెన్యూ సదస్సులను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలి: అప్పారెడ్డిగూడ రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 06): తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తెచ్చిన ధరణి పోర్టల్ పుణ్యమా అని తెలంగాణలో భూసమస్యలు పెరిగి రైతు కుటుంబాలు అవస్థలకు గురయ్యాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మిగతా 2లో

## పొంగుతున్న మురుగు... వైష్ణవి కాలనీవాసుల అవస్థలు



- అవస్థలలో పడుతున్న పట్టించుకోని మునిసిపల్ కమిషనర్
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు
- మురుగు తొలగించే చర్యలు చేపట్టాలంటున్న స్థానికులు

బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 06): వైష్ణవి కాలనీలో రోడ్లపై డ్రైనేజీ మురుగు పొంగుతూ అస్తవ్యస్తంగా మారింది. పట్టించుకోని మున్సిపల్ కమిషనర్ సరస్వతి, కాలనీవాసులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చర్యలు చేపట్టలేదు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కమిషనర్ సరస్వతి చెప్పిందే వేదం అన్న విధంగా పాలన నడుస్తుందని పలువురు అనుకుంటున్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ బీరప్ప గడ్డలోనీ వైష్ణవి కాలనీలో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగతా 2లో

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం

### రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్ గౌతం పోట్రూ



భూసమస్యల పై మహిళ రైతు నుంచి సదస్సులో అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/షామిర్ పేట,మేజర్ న్యూస్ (జూన్, 6):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ హితవు పలికారు.
మేడ్చల్ నియోజక వర్గం జగన్‌గూడ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ స్వయంగా పాల్గొని, రైతులతో ముఖాముఖి మాట్లాడారు. వచ్చిన అభ్యర్థనల్ని పరిశీలించి, నేరుగా సమాధానాలు ఇచ్చారు. భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. మిగతా 3లో

## ఛీ..ఛీ... గలీజ్ తిండి

- ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కల్తీ ఫుడ్
- కుళ్లిన, వాసనపట్టిన ఆహార పదార్థాల విక్రయాలు
- ఫ్రిడ్జ్‌లలో రోజుల తరబడి మాంసం నిల్వలు
- కాలంచెల్లిన ఫుడ్ కలర్స్, సాస్ వినియోగం
- మళ్లీ.. మళ్లీ వేడి చేసిన నూనెల వాడకం
- కనీస ప్రమాణాలు పాటించని నిర్వాహకులు
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారులు
- పలు రకాల వ్యాధులు సంక్రమించే అవకాశం
- కమిషనర్ బట్టు నాగిరెడ్డి తనిఖీల్లో వెలుగులోకి విస్తుపోయే విషయాలు




అక్బర్ ఫ్రెష్ చికెన్, ఎగ్స్ మార్కెటింగ్ హోల్‌సేల్ షాపును సీజ్ చేసిన కమిషనర్ బట్టు నాగిరెడ్డి



కుళ్ళిపోయిన చికెన్

ఉరుకులు పరుగుల జీవితంలో ఇంట్లో తినకుండా హోటల్ ఫుడ్ కు అలవాటు పడ్డారా..? జిగేల్ మనిపించే లైట్లతో వెలిగిపోయే అద్దాల భవనాల్లో లగ్జరీ సీట్లలో తాపీగా కూర్చొని నోరూరించే బిర్యాని, మాంసం ముక్కలను లొట్టలేసుకుంటూ తింటున్నారా.. అయితే తస్మాత్ జాగ్రత్త.... హోటళ్లలో ఆహార భద్రత ప్రమాణాలు పాటించకుండా అనారోగ్యానికి దారితీసే నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్నారనే విషయాన్ని గమనించాలి. ఫ్రిడ్జ్ లలో నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన కలర్స్, సాస్లు, పలుమార్లు వేడి చేసిన నూనెలను వినియోగిస్తూ కుళ్లిపోయిన, బూజు పట్టిన, వాసన వచ్చే ఆహార పదార్థాలను వడ్డిస్తూ వినియోగదారుల జేబులకు చిల్లు పెడుతున్నారు. కల్తీ ఫుడ్తో పలు రకాల వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఉన్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న హోటల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందని విమర్శలు వెల్లువెత్తడంతో మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పలు చికెన్ సెంటర్లలో పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి తన సిబ్బందితో శుక్రవారం జరిపిన ఆకస్మిక తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. ఇది చూసిన స్థానికులు ఛీ..ఛీ.. ఇంత గలీజ్ తిండిని డబ్బులు పెట్టీ మరీ కొనుక్కొని తింటున్నామా అంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి పడేస్తున్న చికెన్ దుకాణల వ్యాపారులపై, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఆహార ప్రియులు డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 6) : వివరాలు 3లో

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 6): అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మిగతా 3లో

# పొంగుతున్న మురుగు... వైష్ణవి కాలనీవాసుల అవస్థలు



**మొదటిపేజీ తరువాయి...** వైష్ణవి కాలనీలో గత కొద్ది రోజులుగా ప్రధాన రహదారిపై మురుగు పారుతున్న మున్సిపల్ అధికారులకు పట్టనట్లుగా ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైష్ణవి కాలనీకి చెందిన కొంతమంది కాలనీవాసులు గత కొద్ది రోజుల నుండి కమిషనర్ సరస్వతిని కలిసేందుకు వెళుతున్న ఆమె దర్శనం లభించడం లేదని, డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని అన్నారు. కాలనీలో పారుతున్న మురుగుతో రాత్రివేళ దోమల బెడద చాలా ఎక్కువగా పెరిగిందని, దీనితో నిద్రలేని రాత్రులు గడపవలసిన పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గత వారం రోజుల నుండి శానిటేషన్ సిబ్బంది సెల్ ఫోన్ నెంబర్ కోసం ప్రయత్నం చేసిన కమిషనర్ సెల్ ఫోన్ నెంబర్ ఇచ్చేందుకు నిరాకరించారని కాలనీ వాళ్లు అంటున్నారు. కానీ ఈ రహదారిపై పారుతున్న మురుగునీరు ఆగిననాడే తమకు విముక్తి లభిస్తుందని కాలనీవాసులు అంటున్నారు.. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల అవగాహనపై ప్రచారం చేసుకునే శ్రద్ధ , కాలనీ సమస్యలు పట్టించుకోవడం లో కనిపించడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులు కమిషనర్ సరస్వతికీ కాంప్లెట్ చేసిన విద్దూరంగా ఏం చేయాలని సమాధానం ఇస్తుంది. ఈ విషయంపై స్థానిక మాజీ కార్పొరేటర్ రాళ్ల గూడెం సంతోషి శ్రీనివాసరెడ్డిని కలవగా ప్రస్తుతం తమ పదవీకాలం ముగిసిందని ఏమైనా ఉంటే కమిషనర్ కు చెప్పుకోమని ఉచిత సలహా అందజేసిందని కాలనీ వాసులు అంటున్నారు. దీనితో ప్రయాణికులు పాదచారులు, వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ రోడ్డుపై పారడంతో దుర్గంధంతో దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. మున్సిపల్ అధికారులు చొరవ చూపి వెంటనే డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని వైష్ణవి కాలనీవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సురేష్, జి.అమృత, ఇందిరదేవి, జంగమ్మ, నిర్మల, గణేష్, శ్యామ్, ఆనంద్ కుమార్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో పెండింగ్ భూసమస్యలన్నింటికి పరిష్కారం

**మొదటిపేజీ తరువాయి...** దరణి పోర్టల్‌తో భూరికార్డులు కనుమరుగై, రెవెన్యూ వ్యవస్థ అడ్డదిడ్డంగా మారిందని, ధరణితో రైతులు ఇబ్బందులకు గురికాగా కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని ఆయన ఆరోపించారు. నందిగామ మండలం అప్పారెడ్డిగూడ గ్రామంలో తహసీల్దార్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే వీర్లపల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా రైతులనుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణి వల్ల సామాన్య రైతులకు జరుగకపోగా రికార్డులో వారి పేర్లు గల్లంతై, యేండ్ల కాలంగా పేదలు సాగుచేసుకుంటున్న భూములు పెద్దల చేతుల్లోకి వెళ్ళాయని ధ్వజమెత్తారు. రైతుల ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి ఆర్ఓఆర్ చట్టాన్ని అమలులోకి రైతు పక్షపాత ప్రభుత్వంగా నిరూపించుకున్నదన్నారు. నేరుగా అధికారులే గ్రామాలకు చేరుకొని నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్‌గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు, ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జగదీశ్వరప్ప, సురేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సీతారాములు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ రైతులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## కోకాపేట్ లో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్





గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 06) నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ గ్రామంలో శుక్రవారంఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించిన స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరాఠా యోధుడు. హిందూ ధర్మ స్థాపనకు కృషిచేసిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 06):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామం దొంతరాల గుట్టలో శ్రీ మల్లికార్జున స్వామి, సహిత కేతమ్మ చౌడాలమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం గురువారం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈనెల 3న సాయంత్రం గణపతి పూజ పుణ్యహవాచనం, అగ్ని ప్రతిష్ట యాగశాల ప్రవేశం జలాధీహారం, మండప దేవత పూజ, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. మరుసటి రోజు 4న ఆవాహిత మండప పూజలు, జపములు, స్థాపిత దేవతావాహనం, రుద్ర ఆంజనేయ, దుర్గ మూల మంత్రవాహనము, పుష్పాదివాహనము, ఫలాదివాహనము, క్షీరాదివాసం నిర్వహించి, సాయంత్రం మండప దేవతా పూజలు, స్థాపితావాహనములు, చండీహవాహనం, స్థాపిత దేవాతావాహనం, దాన్యాదివాసం,హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. 5న గురువారంఉదయం 10:30 గంటలకు యంత్ర ప్రతిష్ట నిర్వహించి, వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 6వ తేదీన శుక్రవారం గ్రామ దేవతలకు బోనాల సమర్పణ, 7న పుట్ట బంగారం, స్వామివారి గంగా స్నానం, బోనాలు, కొట్నం ఉంటాయన్నారు. 8న తెల్లవారుజామున మల్లికార్జున స్వామి, గొల్ల కేతమ్మ, భ్రమరాంబ దేవి




కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వాహకులు మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్, బిజెపి నాయకులు పేరామోని నరేష్ యాదవ్, యాతం బాలరాజ్ యాదవ్, యాతం మహేందర్ యాదవ్, ఎదిగేపల్లి శంకర్, ముదిగొండ శంకర్ యాదవ్, యాదగిరి యాదవ్ ల పర్యవేక్షణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మద్ది ధర్మారెడ్డి, మద్ది జగదీశ్వర్ రెడ్డి, మద్ది జగన్ మోహన్ రెడ్డి, ఈరంకి వేణు కుమార్ గౌడ్, లాల్ సతీష్ గౌడ్, భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకోని, స్వామివారి ఆశీస్సులు, దీవెనలు పొందారు. అనంతరం సాయంత్రం ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు.

## భక్తికి ధైర్యానికి మరో రూపం ఆంజనేయ స్వామి.

**- రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్: 7): మండల పరిధిలోని విరాసముద్రం శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి. ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఆంజనేయుడు అంటేనే హనుమంతుడు. ఆయన అతి బలశాలి. ఆయనను నమ్ముకున్న భక్తులకు బలాన్ని. ధైర్యాన్ని ప్రసాదిస్తాడని, భక్తికి మరో రూపం అని ఎమ్మెల్యే శంకర్ కొనియాడారు. శ్రీ రాముడికి అత్యంత ముఖ్యమైన బంటు అని ఆయన అన్నారు. సీతాదేవి అన్వేషణలో శ్రీ రాముడికి ఎంతో సహాయ పడ్డారని ఆయన తెలిపారు. ఈ గ్రామములో అన్ని దేవాలయాలను సందర్శించుకునే భాగ్యం కల్పించడంపై ఎంతో అదృష్టమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజు. ఆ గ్రామ మాజీ సర్పంచ్ శివకుమార్. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్. రామకృష్ణ అమృతం దామోదర్. కె. కే. కృష్ణ. వేపచెట్టు నర్సింలు. శతయ్య. గోధుమ రాసి భీమయ్య. యాదయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 14న జాతీయ లోక్ అదాలత్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 06 ): జూన్ 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి శుక్రవారం నిర్వహించిన పోలీస్ కోఆర్డినేషన్ సమావేశంలో, కక్షిదారులు రాజీద్వార తమ కేసులను పరిష్కరించుకోవాలని రాజీమార్గమే రాజమార్గమని ఆమనగల్లు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప తెలిపారు. బాధితులు పెద్ద సంఖ్యలో లోక్ అదాలత్ కు హాజరై సమస్యలను రాజీమార్గంలో పరిష్కరించుకొని పోలీస్ కేసుల నుండి విముక్తి పొందాలని తెలిపారు. కావున కక్షిదారులు రాజీకొరకు లోకాదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీపీ బి. కార్తీక్, ఆమనగల్, కడ్తాల్, మాడుగుల సీఐలు వి.జానకిరామ్ రెడ్డి, సిహెచ్ గంగాధర్, బద్య నాథ్ చౌహాన్, వేణుగోపాల్, ఎస్సైలు బి. వెంకటేష్, వరప్రసాద్, ఏ శ్రీకాంత్, కోర్ట్ సిబ్బంది కోర్ట్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# ఛీ..ఛీ... గలీజ్ తిండి

- ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కల్తీ ఫుడ్
- కుళ్లిన, వాసనపట్టిన ఆహార పదార్థాల విక్రయాలు
- ఫ్రిడ్జ్‌లలో రోజుల తరబడి మాంసం నిల్వలు
- కాలంచెల్లిన ఫుడ్ కలర్స్, సాస్ వినియోగం
- మళ్లీ.. మళ్లీ వేడి చేసిన నూనెల వాడకం
- కనీస ప్రమాణాలు పాటించని నిర్వాహకులు
- ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న వ్యాపారులు
- పలు రకాల వ్యాధులు సంక్రమించే అవకాశం
- కమిషనర్ బట్టు నాగిరెడ్డి తనిఖీల్లో వెలుగులోకి విస్తుపోయే విషయాలు


నిల్వ ఉంచిన చికెన్

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 6) :**
మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, హెూటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, దాబాలు, బేకరీలు, బిర్యాని మండిలు, ఫుడ్ కోర్టు విచ్చలవిడిగా వెలిశాయి. శుచి శుభ్రత లేకుండా, ఆహార భద్రత ప్రమాణాలు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హెూటల్ దందాను కొనసాగిస్తున్నారు.

**కమిషనర్ బట్టు నాగిరెడ్డి ఆకస్మిక తనిఖీ :**
మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో వెలిసిన పలు చికెన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో శుక్రవారం మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో దిమ్మతిరిగిపోయే విషయాలు బహిర్గతమయ్యాయి. మేడ్చల్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల సుగుణ చికెన్ సెంటర్, అక్బర్ చికెన్ సెంటర్లతో పాటు బస్టాండ్ రోడ్డులోని ఎస్.ఎఫ్.సీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో కుళ్లిన, బూజు పట్టిన చికెన్‌తో నాసిరకం ఆహారాన్ని సిద్ధం చేస్తున్నారని నిర్ధారించి సదరు చికెన్ దుకాణాలను, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను సీజ్ చేశారు.


చికెన్ వ్యర్థ పదార్థాలు

**తనిఖీలలో బయటపడ్డ అపరిశుభ్రత :**
తనిఖీలల్లో కనీస శుభ్రత పాటించకుండా, రోజుల తరబడి ఫ్రిడ్జ్ స్టోర్ చేసిన కంపుకొట్టే మాంసాన్ని పలుమార్లు వేడి చేసిన నూనెలో ఎక్స్ పైరి అయిన రసాయనాలు, మసాలాలతో వేడివేడిగా వడ్డిస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నట్లు గుర్తించారు. ఆయా హెూటళ్ళలోని ఫ్రిడ్జ్‌లలో నిల్వ ఉంచి పాడైపోయిన చికెన్ వంటకాలను వేడి వేడిగా కస్టమర్లకు వడ్డిస్తూ వందల్లో బిల్లు వేసి జేబులకు చిల్లు పెడుతున్నారు. బేకరీల్లో సైతం తనిఖీలు చేస్తే పఫ్స్ తయారు చేసే పిండిలో పురుగులు ఉంటాయని పలువురు ఆహార ప్రియులు తెలుపుతున్నారు. మండలంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడం, పర్యవేక్షణ కరువవడంతో ఇష్టారీతిన హెూటల్ దందా చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నారు. కల్తీ ఆహారాన్ని విక్రయిస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులకు జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే ఆహార కల్తీని అరికట్టగల్గుతారని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపాలని కోరుతున్నారు.

**కల్తీ ఫుడ్‌తో ప్రమాదం...:**
మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలోని హెూటల్లో ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారం దొరకని పరిస్థితి నెలకొందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఒకసారి వాడిన నూనెలను మళ్లీ మళ్లీ వాడుతున్నారని, ప్రమాదకర రంగులు, ఇతర కెమికల్స్ ఉపయోగిస్తున్నారని, కుళ్లిపోయి, వాసన పట్టిన మాంసాన్ని, వంచారియానం రసాయనాలతో కోటింగ్ వేసి, మసాలాలతో వేడివేడిగా వడ్డిస్తున్నట్లు తెలుస్తుంది. ఇలాంటి ఆహారం తీసుకోవడం వలన ప్రమాదకరమైన వ్యాధుల బారినపడే అవకాశాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్యాన్సర్, రక్తపోటుతో పాటు జీర్ణాశయం దెబ్బతిని అల్సర్ వచ్చే అవకాశాలున్నాయి. చర్మంపై దద్దులు, మచ్చలు ఏర్పడే అవకాశముంది. ఆహారంలో ఉపయోగించే రసాయనాలతో మెదడు, ఎముకలపై ప్రభావం చూపుతాయి. కడుపునొప్పి, కీళ్ల నొప్పులు, విరేచనాలతో పాటు మెదడు పనితీరుపైనా ప్రభావం చూపుతాయి. గుండె, మూత్రపిండాలు, కాలేయం పాడై ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడాన్ని మానుకోవాలని సూచిస్తున్నారు.

### ఆహారం కల్తీ చేస్తే కఠిన చర్యలు : బట్టు నాగిరెడ్డి, మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్



ప్రజలు ఇష్టంగా తినే ఆహార పదార్థాలను కల్తీ చేసినా, నాసిరకంగా తయారు చేసి విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటాము. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పలు చికెన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో శుక్రవారం తనిఖీలు చేపట్టాము. ఆహార భద్రత చట్టం ప్రకారం ఆహారాన్ని కల్తీ చేసి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తే ఎంతటి వారినైనా క్షమించేది లేదు. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ఆహార నియమాలు పాటించని వారి వివరాలు 7032898999 అనే నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము.

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి

# భూభారతి చట్టం

మొదటిపేజీ తరువాయి...


రెవెన్యూ సదస్సులో రైతులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ.. "ధరణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ముందుగా గుర్తించాలి. ఆ దరఖాస్తులపై సంబంధిత నంబర్‌ను నమోదు చేసి, ఆన్‌లైన్‌లోనే పరిష్కారం చూపాలి. సాధ్యమైన దరఖాస్తులకు తక్షణ పరిష్కారం కల్పించేందుకు తహసీల్దార్లు సమన్వయం చేయాలి," అన్నారు. సదస్సు ఏర్పాట్లను, హెల్ప్‌డెస్క్ పనితీరును కలెక్టర్ సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు సిబ్బందికి సూచనలు చేశారు. నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తులు స్వీకరించేందుకు సహకరించాలని హెల్ప్‌డెస్క్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నర్సంపల్లిలో జరుగుతున్న మరో రెవెన్యూ సదస్సును కూడా కలెక్టర్ సందర్శించారు. అక్కడ కూడా అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ కంచర్ల వెంకట ఉపేందర్ రెడ్డి, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, తహసీల్దార్ నర్సింహారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి...

కొడంగల్ శ్రీ వేంకటేశ్వర దేవాలయ అభివృద్ధిలో భాగంగా ఇళ్లను కోల్పోతున్న కుటుంబాలకు ఇండ్ల స్థలాలను కేటాయించేందుకు చదును చేస్తున్న భూమి, రోడ్డు పనులను శుక్రవారం పరిశీలించారు. అదే విధంగా బుల్కాపూర్ బీటీ రోడ్డు, చిట్లపల్లి తండా వరకు చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు. గడువులోపు పూర్తయ్యేలా పనులను వేగవంతం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంబడి కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతి ఇఇ సత్యనారాయణ రెడ్డి, డీఈ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## ఎన్కేపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం
### పాల్గొన్న మాజీ ఎంపిటిసి సురేందర్, ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా



**పూడూర్ మేజర్ న్యూస్ (జూన్ 06)ః**
తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మాజీ ఎంపిటిసి సురేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎన్కేపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలో1-5వ, తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు రెండు జతల యూనిఫామ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. పాఠశాలలో అన్ని రకాల హంగులతో కూడిన మౌలిక వసతులు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. విద్యార్థుల ఉత్తమ ఫలితాలు కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వెంకటేష్, ఊర్మిళ,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి,మాజీ ఉపసర్పంచ్ నారాయణ,గ్రామ పెద్దలు సత్తయ్య, అనంతయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభం..

- జెండా ఊపి ర్యాలీని ప్రారంభం
- పాల్గొన్న అధికారులు, ఉపాధ్యాయులు


అల్లాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్, జూన్ 6 : తాండూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. బడిబయటి పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు చర్య లు తీసుకోవాలని తాండూర్ మండల విద్యాశాఖాధికారి వెంకటయ్య గౌడ్,ఉపాధ్యాయులను ఆదేశించారు. మండలంలోని అల్లాపూర్, జనుగుర్తి, గౌతాపూర్, మల్కాపూర్, కొత్లాపూర్, గ్రామాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు రాజకీయ నాయకులు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఈనెల 12వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభం సం దర్భంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, దుస్తులు అందజేయా లని తెలిపారు. అ నంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ బడేటి పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు కార్యక్రమంలో రమేష్ రావు, శశిధర్, అనురాధ, శిరీష, వసుంధర,నాగప్ప, బాబ్య నాయక్, వైద్యనాథ్,నాయకులు ఉత్తమ్ చంద్, పండరి,మాజీ ఉప సర్పంచ్ యాదయ్య గౌడ్ గోపాల్ రెడ్డి, యూసుఫ్, రమేష్, పంచాయతీ కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు


జనుగుర్తి ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం

# ఇందిరమ్మ రాజ్యస్థాపనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## అప్పారెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజలో మాజీ జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 06):ఇండ్లులేని నిరుపేదలందరికి ఇండ్లు మంజూరుచేసి ఇందిరమ్మ రాజ్యస్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు మాడ్గుల మాజీ జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం మాడ్గుల మండలం ఉమ్మడి అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతికి మొదటి విడతగా 41 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసినట్లు తెలిపారు. ఈ మేరకు అప్పారెడ్డిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్‌లు పల్లేటి జంగమ్మయాదయ్య, తోట చంద్రయ్యయాదవ్, ఇందిరమ్మ కమిటి సభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం లబ్ధిదారులు పల్లేటి మౌనిక, కొమ్ము మంజుల, అల్లి మంజుల, గోరెటి యాదమ్మ, అల్లి మంజుల తదితర 11మంది లబ్ధిదారులకు చెందిన ఇంటి నిర్మాణాలకు మాజీ జడ్పిటిసి భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులంతా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇండ్లు నిర్మించుకొని నిర్మాణ పురోగతిని బట్టి ప్రభుత్వం ద్వారా 5లక్షల రూపాయల నిధులు పొందాలని సూచించారు. గరీబి హఠావో అన్న దింగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా బాసటగా నిలువాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి వినోద్, గ్రామ మాజీ కోఆప్షన్ సభ్యులు కాస సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుతల వెంకటయ్యగౌడ్, కాస వెంకటేష్, పులికంటి శ్రీను, ఉడుతల యాదయ్యగౌడ్, ఇందిరమ్మ కమిటి సభ్యులు మైల సత్యనారాయణరెడ్డి, పల్లేటి వెంకటయ్య, పల్లేటి సువర్ణ, పాలకూర్ల అండాలు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపాలిటీలో పచ్చదనం-పరిశుభ్రతగా తీర్చిదిద్దాలి

## -చేవెళ్ల మున్సిపల్ ప్రత్యేకాధికారి పి.శ్రీధర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 6) : చేవెళ్ల మున్సిపాలిటీలో పచ్చధనం-పరిశుభ్రతగా తీర్చిదిద్దేందుకు గాను ప్రజలందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ శాఖ జాయింట్ డైరెక్టర్, చేవెళ్ల మున్సిపల్ ప్రత్యేకాధికారి పి.శ్రీధర్ తెలిపారు. మున్సిపల్ శాఖ వంద రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం ఆయన చేవెళ్ల మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. అంతకుముందు మున్సిపాలిటీ కేంద్రంలోని కూరగాయల మార్కెట్(సంత), వన నర్సరీతో పాటు ప్రత్యేకంగా నిర్మించిన మున్సిపాల్ కార్యాలయ భవనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపాల్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ.... చేవెళ్ల కొత్త మున్సిపాలిటీ 18వార్డులతో కూడిన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పూర్తిస్థాయి మ్యాప్ తయారు చేయడం జరిగిందన్నారు. వార్డుల ఏర్పాటుపై అభ్యంతరాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మా సమస్యలు తీర్చండి

## రెవెన్యూ సదస్సుల్లో అధికారులకు వినతి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 06): ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కిషన్‌నగర్, గుండ్లకుంట, తిమ్మాజిపల్లి గ్రామాలలో శుక్రవారం అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఫరూఖ్‌నగర్ డిప్యూటి తహశీల్దార్ ఆనంద సింగ్ ఆద్వర్యంలో నిర్వహించిన తిమ్మాజిపల్లి రెవెన్యూ సదస్సులో పలు సమస్యలకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. బూర్గుల గ్రామ రెవె న్యూ పరిధిలోని సర్వే నెంబర్ సర్వే నెంబరు 887, 889, 890, 11, 13, 14, 15, 4లలో గతంలో పట్టాబూములుగా ఉన్నప్పట్టికి అధికారులు వాటిని సీలింగ్ భూములుగా మార్చినట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాద్యక్షుడు శ్రీనునాయక్ రైతులతో కలసి అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ విషయమై డిప్యూటి తహశీల్దార్ ఆనంద్ సింగ్ స్పందిస్తూ దరఖాస్తులను నిషితంగా పరిశీలించి త్వరిత గతిన సమస్య పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు సేవ్యా నాయక్, తావ్ సింగ్, సందీప్, రాజు, రమేశ్, గోపి, రవీందర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# రవి కుటుంబానికి చేయూత



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 6): తుమ్మలూరు గ్రామంలో రాచులురు రవి మరణించారని వారి కుటుంబ సభ్యులకు ఉగాడ సానుభూతి తెలుపుతూ శుక్రవారం పదివేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు తుమ్మలూరు మాజీ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎండి మహబూబ్ బొమ్మనమైన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడి బాట కార్యక్రమం ప్రారంభం



మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 6): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెరుచుకొనున్న నేపద్యంలో మణికొండ మున్సిపల్‌లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాద్యాయులు ధశరథ్ నాయక్ ఆద్వర్యంలో బడిబాట కార్యాక్రమం నిర్వహించగా ముఖ్యఅతిధిగా మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఈ నెల 6వ తేది నుండి 12వ తేది వరకు నిర్వహించబడుతుందని అన్నారు. ప్రభుత్వం పాఠశాలలో నాణ్యతమైన విద్యను ప్రతి ఒక్క ఉపాధ్యాయుని కృషి ఉందని, ప్రభుత్వ స్కూల్స్ బాగుపరుచుకొవాల్సిన భాద్యత ఉందని అన్నారు. ఈ విద్యా సంవత్సరం కి గానూ పిటి అండ్ వాలంటీర్స్ టీచర్స్ నియమిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దొలు శ్రీరాములు, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు గంగాధర్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరం ముగింపు పట్ల హర్షం

★మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 06):45 రోజుల ప్రథమ్‌ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగియడం పట్ల భారతీయ జనతా పార్టీ మీర్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు, 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు ప్రథమ్ ఏడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కామల్ ఖా క్యాంపు లో పాల్గొన్న వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేసిన అతిథులు అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమం అద్భుతంగా నిర్వహించి నందుకు అదే విధంగా స్కూల్లో ఏడు క్లాసులకు కలిపి నాలుగురు టీచర్లు ఉండగా ఒక టీచర్ నీ ప్రథమ్ ఫౌండేషన్ వారు పంపినందుకు వారికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుక, కాంతారావు ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ప్రథమ్ కోఆర్డినేటర్ నాగమల్లేశ్వరి, శ్రీనివాస్, వాలంటీర్లు హాజరయ్యారు.

# రైతులు సేంద్రియ ఎరువులను ఉపయోగించాలి : వ్యవసాయ శాస్త్రవేత్తలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 6) : రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను ఉపయోగించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. ప్రమీల, డాక్టర్ రమ్య, డా. కవితాకిరణ్, స్నేహలత తెలిపారు. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి, ఖానాపూర్ గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.... రైతులు భూసార పరీక్షలు వాటి ప్రాముఖ్యత ఎంత మోతాదులో ఎరువులు వాడాలో తెలుసుకోవాలన్నారు. అధిక దిగుబడులు సాధించాలంటే వ్యవసాయాధికారులు సూచనలు తీసుకోవాలన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్దతులను పాటించాలన్నారు. రైతులు రసాయనిక ఎరువులు వాడడంతోనే భూమిలోని సహజసారం కోల్పోతుందన్నారు. చెట్లను పెంచడం వలనే పర్యావరణం కాపాడిన వారు అవుతారని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఏవో శంకర్‌లాల్, గ్రామ కార్యదర్శి భాస్కర్, రైతులు తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన విద్య, భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం...



- భగవంతుడి తరువాత ఆరాధ్యదైవులు ఉపాధ్యాయులే...
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారు..

**- తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 6 :-** తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన విధానంలో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని రుచికరమైన భోజనాన్ని అందించడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఆవరణలో తాండూరు మండల ఎంఈఓ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఒంట సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో నమ్మకం ఏర్పడే విధంగా ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని అన్నారు..రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పాఠ్యపుస్తకాల పంపిణీ, ఏకరూప దుస్తులు పంపిణీ, నోట్ బుక్కులు, అందించడం రాష్ట్రంలో మొదటిసారి అన్నారుఅమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటికే పాఠశాలకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని,దీనితో పాటు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో దాదాపు 256 పాఠశాలకు వంట పాత్రలను పంపిణీ చేయడం కూడా హర్షించదగ్గ విషయమని అన్నారు తాండూరు నియోజకవర్గం లోని 4 మండలాల ఎంఈఓ ల ఆధ్వర్యంలో ప్రతి మండలానికి వంట సామాగ్రి వస్తువులను ఉపాధ్యాయులకు ఏజెన్సీలకు అందించడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ హబీబ్ లాల, సురేందర్ రెడ్డి శంకర్ నాయక్, తాండూర్ మండల ఎంఈఓ వెంకటయ్య గౌడ్, యాలాల మండల ఎంఈఓ డి రమేష్ పెదేముల్ ఎంఈఓ నర్సింగరావు బషీరాబాద్ ఎంఈఓ రాములు మిడ్డే మిల్స్ ఏజెన్సీలు, ప్రధానోపాధ్యాయులు టిఆర్టియు నాయకులు పురుషోత్తం రెడ్డి నర్సిరెడ్డి జైపాల్ రెడ్డి, నాగప్ప కిష్టప్ప, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, మృత్యుంజయ స్వామి, బాబ్యాన్ నాయక్ కిష్టప్ప వైద్యనాథ్ రామ్ నర్సింహారెడ్డి ఎంఈఓ కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, సుభాష్, మమత, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.





# వసతి గృహాలలో చేర్పించండి
# విద్యార్థులను చదవించండి

## వసతి గృహ సంక్షేమాధికారి తుల్జారాం



మాట్లాడుతున్న వార్డెన్‌తుల్జారాం

మర్పల్లి మేజర్‌న్యూస్ (జూన్06)విద్యార్థిని,విద్యార్తులను వసతి గృహాలలో చేర్పించిచదివించాలనీ సిరిపురం వసతి గృహాసంక్షేమాధికారి జి.తులారాంగౌడ్ పేర్కోన్నారు.మ ర్పల్లి మండలంలోని పిల్లిగుండ్ల గ్రామంలో శుక్రవారం ఉపాధ్యాయులతో గ్రామంలోబడిబాట కార్యకర్మాన్ని నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆయనమాట్లాడుతూ చదువేవిద్యార్తుల జీవితాలలో వెలుగు నింపుతుందనీ చదువు రాకుంటే జీవితము అందాకారమేననీ ఆయన అన్నారు.నేడు ప్రభూత్వము అనేక సంక్షేమపథకాలను అమలు చేస్తుందనీ ప్రజలు వాటిని సద్వినియేగం చేసుకోవాలనీ ఆయన అన్నారను.విద్యార్థిని విద్యార్థులకు నేడు సంక్షేమవసతిగృహాలున్నాయనీ మర్పల్లి ,సిరిపురం,పట్లూర్ వసతి గృహాలలో చేర్పించాలనీ 10వ తరగతి అనంతరం డిగ్రీవరకు వసతి గృహావిద్యార్థులకు సీట్లు కేటాయిస్తారనీ వాటిని సద్వినియేగం చేసుకోవాలనీ ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎ.సంజీవారెడ్డి,ప్రధానోపాద్యాయులు హుసేలు విద్యార్తుల తల్లీ,తండ్రులు తదితరులు పాల్గోన్నారు.

# 9నుండి డిఈఈ సెట్ కౌన్సిలింగ్

## డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కే. రామాచారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ ( జూన్ 06)ః ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో డీఈఈ సెట్ - 2025లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు జూన్ 9 నుండి 13 తేదిలలో కౌన్సిలింగ్ నిర్వహించునట్లు వికారాబాద్ గవర్నమెంట్ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కే. రామాచారి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం లో అడ్మిషన్ ల కోసం ఒరిజినల్ ధ్రువపత్రాలను పరిశీలించనునట్లు పేర్కొనారు. ర్యాంక్ కార్డు, హాల్ టికెట్, ఎస్.ఎస్.సీ, ఇంటర్ మెమోలు, 4 నుంచి 12వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్లు ఆదాయం, కుల తదితర ఒరిజినల్ ధ్రువపత్రాలతో వికారాబాద్ డైట్ కళాశాలకు హాజరుకావాలని ఆయన ప్రకటన తెలిపారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత...

## కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 06):** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో దైవచిందన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్త ప్రభాకర్, నాయకులు నర్సయ్య ఆలయ అర్చకులు దశరథం, పాండుశర్మ పాల్గొన్నారు.

# బీజేపీ కార్యవర్గ సమావేశం...

## ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జిల్లా అధ్యక్షుడు సదానంద రెడ్డి....



**పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 06).**
పరిగి పట్టణంలో శ్రీ సాయి వోకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాల సుపరిపాలన %శ్రీ% కార్యశాలను వర్క్ షాప్ పరిగి పట్టణ మరియు మండల కార్యవర్గ సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు సదానంద రెడ్డి హాజరై మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా ఒక్క అవినీతి మచ్చ లేకుండా ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ మూడోసారి అధికారంలోకి రావడం అనేది గర్వించదగ్గ విషయమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ ఉపయోగించుకునే విధంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజలకు సంధానకర్తలుగా పథకాల పైన అవగాహన కల్పించడానికి బిజెపి పార్టీ తరఫున 11 సంవత్సరాల సుపరిపాలన ఉత్సవాలను నిర్వహించడానికి షెడ్యూల్ను ఖరారు చేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ సింధూర్ ని విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను నరేంద్ర మోడీకి, త్రివిధ దళాల సైన్యాధిపతులకు ఈ సందర్భంగా ధన్యవాదాల తీర్మానం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. నేటి తెలంగాణలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ఇస్తామని చెప్పి అన్ని విధాలుగా ప్రజలను మోసగించిందని అప్పుడు బిఆరెస్ కు ఇప్పుడు కాంగ్రెస్ కి ఎలాంటి తేడా లేదు అని రెండు పార్టీల ఉద్దేశం ప్రజలను మోసగించడమే అనే విషయం ప్రజలకు తెలిసిపోయిందని ముందుగా కురిసిన వర్షాలకు నానిపోయిన వోడ్లతో రైతులకు ఎంతో నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత రైతుల యొక్క ఇబ్బందులను గుర్తించని ప్రభుత్వం పైన వ్యతిరేకత పెరిగిపోయిందని విషయం తెలుసుకుని స్థానిక ఎలక్షన్లను వాయిదా వేయడం జరుగుతుందని, అదేవిధంగా పట్టణ ప్రాంతంలో ఎల్ ఆర్ ఎస్ ని ముక్కు పిండి వసూలు చేస్తున్నటువంటి విషయాన్ని పట్టణ ప్రజలు గ్రహిస్తున్నారని తప్పకుండా రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో దాని యొక్క ప్రభావం కనిపిస్తుందని భారతీయ జనతా పార్టీ బూతు స్థాయిలో కార్యకర్తలను పటిష్టపరచుకొని భవిష్యత్తులో రాబోయే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చాటాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలు చేసినటువంటి సుపారి పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, పరిగి పట్టణ అధ్యక్షులు జి బాలకృష్ణ రెడ్డి, పరిగి మండల అధ్యక్షురాలు అనసూయ, జిల్లా కార్యవర్గ సభ్యులు కాసుల శ్రీనివాస్, ఆంజనేయులు, హరికృష్ణ, కుందేళ్ళ శ్రీశైలం, వార్ల ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ , మండల పదాధికారులు శ్యామ్ సుందర్, రంగంపల్లి అశోక్,అనిల్ కుమార్, కోస్గి మల్లేష్, ఆంగోతు మహేందర్, కోళ్ల నరసింహ, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు సదానంద రెడ్డి.

# ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించాలి : కస్నానాయక్



## బడిబాట కార్యక్రమంలో పాల్గొన మండలం విద్యాధికారి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 6): పాఠశాలలకు వెళ్ళె విద్యార్థను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాధికారి కస్నా నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని తుమ్మలూరు గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లితండ్రులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తల్లితండ్రులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతని వివరిస్తు, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సదుపాయాలని, అందిస్తున్న నాణ్యమైన విద్య గురించి తెలిపారు.గ్రామంలోని విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామ యువత ప్రతి ఒక్కరు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేరేవిధంగా కృషి చేయాలన్నారు.మహేశ్వరం మండలంలోనే తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలకి ప్రత్యేక గుర్తింపు ఉందని, పాఠశాలకి అవసరమైన అన్ని సదుపాయాలని విద్యాశాఖ ద్వారా కల్పిస్తామని, పాఠశాలకి విద్యార్థుల సంఖ్యకి అనుగుణంగా రావాల్సిన కొంతమంది ఉపాధ్యాయులని డిఈవోతో మాట్లాడి పాఠశాలకి కేటాయించేలా కృషి చేస్తానని ఎంఈవో కస్నా నాయక్ హామీ ఇచ్చారన్నారు. పాఠశాలఅభివృద్ధికి కృషి చేస్తూ, గ్రామంలోని విద్యార్థులకి మంచి నాణ్యమైన అందిచటానికి తమ వంతు సహకారం అందిస్తున్న పూర్వ విద్యార్థులు కటికల. పూర్వ విద్యార్థులను మండల విద్యాధికారి ప్రత్యేకంగా అభినందించారు.

తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ప్రత్యేక సదుపాయాలు:విద్యార్థులకి మంచి నాణ్యమైన విద్యని అందించటానికి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహకారం అందిస్తుండటంతో ఈ సదుపాయాలని ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. విద్యార్థులకి త్వరగా అర్థం అయ్యేలా డిజిటల్ లైబ్రరీ ని ఏర్పాటు విద్యార్థులకి డిజిటల్ టాబ్స్ ద్వారా ప్రత్యేక విద్య బోధన పాఠశాలలో ప్రాంగణంలో విద్యార్థులకి ప్రత్యేకమైన స్పోర్ట్స్ మెటీరియల్ ని ఏర్పాటు కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ ద్వారా ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణ ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, టెక్నాలజీతో విద్యాబోధన చెయటం 500 లీటర్ కెపాసిటీ కలిగిన ప్రత్యేకమైన ప్యూరిఫైర్ వాటర్ ఫిల్టర్ ని ఏర్పాటు, స్కూల్ ప్రాగణం అంత విద్యార్థుల కోసం మంచి ఆహ్లాదం కలిగించేలా పెయింటింగ్స్ వెహించటం జరిగింది,

ఉన్నత పాఠశాలలో అన్ని తరగతులకి డిజిటల్ స్క్రీన్ ద్వారా విద్యాబోధన రకాల సదుపాయాలతో ప్రయివేట్ పాఠశాలకి దీటుగా ప్రభుత్వ పాఠశాలని తయారు చేసుకుంటున్నామన్నారు. గ్రామంలోని విద్యార్థులందరిని ప్రభుత్వం పాఠశాలలోనే చేర్పించాలని మండల విద్యాధికారి పాఠశాల ఉపాధ్యాయులు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు యాదగిరి, మహబూబ్ , విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల ఎంపికలో రైతులంతా జాగ్రత్తలు పాటించాలి

## - వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనా సంచాలకులు డాక్టర్ బలరాం

నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 06): వానాకాలం పంటల సాగు ఆరంభ సమయం ఆసన్నమవుతున్నందున రైతులు మార్కెట్లో ఇబ్బడి ముబ్బడిగా లభించే బయో విత్తనాలను కొనుగోలు చేయకుండ ప్రభుత్వం వ్యవసాయశాఖచే ఆధీకృతించబడ్డ విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనా సంచాలకులు డాక్టర్ బలరాం కోరారు. నిపుణులైన వ్యవసాయశాస్త్రవేత్తలు తమ పరిశోధనల్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులను గుర్తించి ప్రభుత్వానికి సిఫారస్ చేయడం జరుగుతుందని, రైతులంతా నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల బారినపడకుండ అప్రమత్తంగా వుండాలని సూచించారు. నందిగామ మండలం వెంకమ్మగూడలో శుక్రవారం మండల వ్యవసాయాధికారి రామశివరావు ఆధ్వర్యంలో రైతుముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనా సంచాలకులు డాక్టర్ బలరాం, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సుకుమార్‌లు హాజరై రైతులకు వరి, పత్తి తదితర పంటల సాగులో పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు.అనంతరం వ్యవసాయాధికారి ఈ కార్యక్రమంలో రామశివరావు మాట్లాడుతూ రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను వ్యవసాయశాఖచే అనుమతి పొందిన ఆధీకృత డీలర్ల వద్దనే కొనుగోలు చేసి విధిగా రశీదులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ టీచింగ్ అసోసియేట్ డాక్టర్ స్నేహలత, విద్యార్థులు సృజనీత, గ్రామ అభ్యుధయ రైతులు పాల్గొన్నారు.



# మండల కాంగ్రెస్ అధినాయకులకు ఆదివాసి కాంగ్రెస్ అధ్యక్షుడి సత్కారం







మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 06): మాడ్గుల మండల కాంగ్రెస్ ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన పల్గుతాండ గ్రామపంచాయతి పడమటితాండకు చెందిన జఠావత్ లాలునాయక్ శుక్రవారం మండల కాంగ్రెస్ అధినాయకులను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ, గిరిజన, బంజారాలను కాంగ్రెస్‌కు మరింత చేరువచేసి పార్టీ బలోపేతం, రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహంపై అధినాయకులతో చర్చించినట్లు లాలునాయక్ వివరించారు. అంతకుముందు మండల కాంగ్రెస్ ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తన నియామాకానికి సహకరించినందుకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, సుద్ధపల్లి మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డిలను శాలువాలతో సత్కరించి కృతజతలు తెలిపినట్లు లాలునాయక్ వివరించారు. మండల కాంగ్రెస్ అధినాయకులను కలిసిన సమయంలో తనతో పాటు కాంగ్రెస్ ఎస్టీసెల్ మాజీ అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, పడమటితాండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జఠావత్ శర్మనాయక్, జఠావత్ చందునాయక్ తదితరులు ఉన్నట్లు ఆదివాసీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు లాలునాయక్ వివరించారు.

# తప్పుడు కేసును ఎత్తివేయాలి

## కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 06): ఓ పత్రికకు చెందిన ఎడిటర్‌పై రాజోలు పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే అతనిపై పెట్టిన కేసును ఎత్తివేయాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందుకు సంబందించి ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. జోగుళాంబ గద్వాల జిల్లా పెద్ద దన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేఖంగా స్థానిక రైతులు ఉద్యమం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సంఘటన స్థలాలలో ఎక్కడా కూడా లేని ఓ పత్రికా సంపాదకున్ని టార్గెట్ గా చేసుకుని అక్రమ కేసు బనాయించి ఏ2 గా చిత్రీకరించడం తగదన్నారు. ప్రజాపోరాటాలను పత్రికలో వేయడమే తప్పు అయితే పత్రికా వ్యవస్థ ఉండి ఏం లాభం అన్నారు. ఇందంతా ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నమేనని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇదే దోరణితో ముందుకు పోతున్నాయన్నారు.

# గాయపడ్డ జర్నలిస్టుకు పరామర్శ



ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 06): బైక్ ప్రమాదానికి గురై గాయాలపాలైన షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రజ్యోతి విలేఖరి సంజీవ్ కుమార్‌ను శుక్రవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ పరామర్శించారు. ఇటీవలే ప్రమాదానికి గురై కాలు, చేయికి గాయాలయిన సమాచారం తెలుసుకుని పట్టణంలోని జర్నలిస్ట్ సంజీవ్ స్వగృహంలో ఆయనను కలుసుకుని క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరు వివరాలను అడిగి తెలుసుకుని గాయాలబారి నుండి త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## మాడ్గులలో ఘనంగా జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యుడి పుట్టినరోజు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 06): మాడ్గుల మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు, బిజెపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్రకార్యవర్గసభ్యులు గౌని మల్లేష్‌గౌడ్, జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్, వివిధ గ్రామాల బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి పెద్దయ్యయాదవ్, మల్లేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లు ఆచారి పుట్టినరోజు కేక్‌ను కట్‌చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రావిరాల మహాదేవశర్మ, జక్కుల జంగయ్య యాదవ్, కొత్తపల్లి యాదయ్యగౌడ్, ఈరమల్ల శ్రీను, ఆదిమల్ల గిరి, యాదగిరి, అశోక్, హరీష్, శివ, ఆంజనేయులు గుప్త, మెట్టు కృష్ణ, ఎర్కలి లక్ష్మణ్‌గౌడ్ , భాస్కర్ నాయక్, అంజి, సిద్దు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 9 వరకు దోస్త్ రెండవ దశ ప్రక్రియ

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 06): ఇంటర్మీడియట్ పూర్తి చే సుకున్న విద్యార్థిని, విద్యార్థులు డిగ్రీ ప్రవేశాల కోసం దోస్త్ రిజిస్ట్రేషన్ తప్పనిసరని, ప్రస్తుతం సెకండ్ ఫేజ్ దోస్త్ ప్రక్రియ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని గిరిజన సంక్షేమ మహిళా గురుకుల కళాశాలలో అడ్మిషన్‌లు పొందవచ్చని హైదరాబాద్ , రంగారెడ్డి రీజినల్ కోఆర్డినేటర్ నాగార్జున రావు ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం రెండవ దశ దోస్త్ ప్రక్రియ జూన్ 9 వరకు కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు దోస్త్ రిజిస్ట్రేషన్ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా షాద్‌నగర్ గిరిజన సంక్షేమ మహిళా గురుకుల కళాశాలలో ఎంపిసి, ఎంజెడ్‌సి, బీజెడ్‌సి, ఎంపిసిఎస్, బీఏ, బీకాం, ఇంటిగ్రేటెడ్ పిజీ కోర్సులలో చేరవచ్చన్నారు. మరిన్ని వివరాల కోసం 6305051490, 9885003390, 9703441345 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

కేంద్రం కాల్పుల విరమణ ప్రకటించి

# శాంతి చర్చలు జరపాలి

- జూన్ 14న ఇందిరా పార్కులో మహాధర్నా
- అఖిలపక్షాల పిలుపు



సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూన్,6):** మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం బేషరతుగా శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ, మేడ్చల్ జిల్లాలో వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. శుక్రవారం కాప్రా, ఈసియల్‌లోని సిపిఐ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అఖిల పక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నాయకురాలు అనురాధ, ఐఎఫ్టీయూ శివబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి సత్యం, మాస్‌లైన్ నేత ప్రవీణ్ కుమార్, పిడిఎం చంద్రమౌళి, విముక్తి నేత పెర్క సునీత, ఇఫ్టూ షేక్ షావలి, బిఎల్ఎఫ్, బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కామెర్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడు తూ, గత 17 నెలలుగా కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్' పేరిట సుమారు 550 మంది ఆదివాసులను హతమార్చిందని ఆరోపించారు. ఆధునిక ఆయుధాలు, డ్రోన్లు, హెలికాప్టర్లు, టాంకులతో ఆదివాసులపై దాడులు చేయడం రాజ్యాంగ ఉల్లంఘనగా అభివర్ణించారు. మావోయిస్టులను హతమార్చే విధానాన్ని నిలిపి, శాంతి చర్చలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అటవీ సంపదల కోసం కార్పొరేట్ సంస్థలకు మార్గం సుగమం చేసేందుకు కేంద్రం ఆదివాసుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. బుద్ధిజీవులు, మేధావులు ఈ పరిస్థితిపై స్పందించాలని, లేకపోతే 'అర్బన్ నక్సలైట్' ముద్ర పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 'ఆపరేషన్ కగార్' హత్యాకాండకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమం అవసరమని, ఇందులో భాగంగా జూన్ 14న హైదరాబాద్ ఇందిరా పార్కులో మహాధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

ప్రజాస్వామిక వాదులు, సామాన్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జి. దామోదర్ రెడ్డి, శంకర్రావు, తోటపల్లి శంకర్, గద్దర్ అభిమాన సంఘాల అధ్యక్షుడు సి.యల్. యాదగిరి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, సిపిఎం కార్మిక విభాగం సభ్యులు కోమటి రవి, జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరికీ కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 6): ప్రతీ ఒక్కరికి కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు నరసింహారెడ్డి, వికార్ అహ్మద్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కంప్యూటర్ మిషన్ ఆధ్వర్యంలో ఏఎస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంప్యూటర్ శిక్షణ నూతన టెక్నాలజీపై ఎంతో అవగాహన కలిగిస్తుందని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరీక్షలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు వచ్చేనెల 6న సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు శిక్షణ కేంద్రం నిర్వాహకులు అన్నపూర్ణ, పద్మనాభ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాణి, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## నేడు బక్రీద్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 6):

త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ (ఈద్ ఉల్ ఆదా)ను ముస్లింలు శనివారం జరుపుకోనున్నారు. బక్రీద్ సందర్భంగా శనివారం ఉదయం 8 గంటలకు స్థానిక జామే మస్జిద్ నుంచి ర్యాలీగా బయలుదేరి ఈద్గా లో 8:30 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు మక్కా, జామే మస్జిద్‌ల కమిటీ అధ్యక్షులు ఎస్ఎం. గౌసన్, అఫ్రోజ్ ఖాన్ తెలిపారు. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలకు సమయానికి హాజరు కావాలని వారు కోరారు.

# రాక్‌వుడ్స్ఇంటర్నేషనల్ స్కూల్స్, ఓనన్ రోబోటిక్ హాస్పటల్స్ చైర్మన్ ఎం.రామానాయుడుకు ఎక్సలెన్స్ 2025 అవార్డు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జూన్ 06) : విద్యారంగం, పర్యావరణ సంరక్షణ, ఆరోగ్య రంగంలో చేపడుతున్న నూతన ఆవిష్కరణలకు గాను రాక్‌వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్, ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ చైర్మన్ ఎం. రామానాయుడు గురువారం ఈసిజీ ఫౌండేషన్ నుండి ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండో-యూకే గ్రీన్ డ్రైవ్ కార్యక్రమంలో యాదాద్రి వద్ద నవరగ్రహ వన ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా బ్రిటిష్ డిప్యూటి హై కమిషనర్ గ్యారెత్ విన్ ఓవెన్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యల చేతుల మీదుగా ఈసిజీ ఫౌండేషన్ అందించిన ఎక్సలెన్స్ 2025 ఆవార్డును రామానాయుడు అందుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాక్‌వుడ్స్ ఇంటర్నేషనల్స్ స్కూల్స్ ద్వారా భవిష్యత్తును దృశ్య గ్లోబల్ పౌరులను తయారు చేయడం జరుగుతుందని, ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ ద్వారా రోబోటిక్ సర్జరీలకు పునాదిని వేసేప్రయత్నాలు చేస్తు సమాజ మార్పు దిశగా కృషిని గుర్తించి ఈసిజీ ఫౌండేషన్ ఎక్సలెన్స్ అవార్డు అందించడం ఆనందంగా ఉందని,




ఈ అవార్డు సమాజ మార్పుదిశగా మరింత బాధ్యత పెంచిందని గుర్తు చేశారు. అవార్డు అందించిన పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తూముకుంటలో ఘనంగా ముగిసిన ఖో-ఖో వేసవి శిక్షణ శిబిరం

## క్రీడాకారులకు నైపుణ్యం పెంపొందింపులో కీలక శిక్షణ - గుర్రం సత్తిరెడ్డి



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (జూన్ 6):** తూముకుంట పురపాలక సంఘ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో డివైఎస్ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖో-ఖో వేసవి శిక్షణ శిబిరం శుక్రవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో-ఖో సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం సత్తిరెడ్డి విచ్చేశారు.

**గుర్రం సత్తిరెడ్డి మాట్లాడుతూ..**"వేసవి శిక్షణ శిబిరాలు క్రీడాకారులకు ఎంతో మేలు చేస్తాయి. వీటివల్ల క్రీడాకారులు ఆటలకు మరింత దగ్గరవుతారు. ప్రతి సంవత్సరం ఈ శిక్షణ శిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం. ఇక్కడ శిక్షణ తీసుకున్న అనేక మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందారు" అని తెలిపారు.

**శిక్షకుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ...**"మే 1 నుండి జూన్ 6 వరకు ఉదయం, సాయంత్రం రెండు సెషన్లుగా ఈ శిక్షణా శిబిరాన్ని నిర్వహించాము. మొత్తం 60 మంది క్రీడాకారులు శిక్షణలో పాల్గొన్నారు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఖో-ఖో సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయుడు తిరుమలేష్, సీనియర్ క్రీడాకారులు సందీప్ గౌడ్, సోమేశ్ యాదవ్, బలరాం, రఘువర్ధన్ గౌడ్, మన్మద్, సోమ్రాజ్, సుభాష్, తూముకుంట యూత్ సభ్యులు, క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంగేజ్ మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి...





ఎంగేజ్ మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

**పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 06).**

పరిగి మండల పిఏసిఎస్ వైస్ చైర్మన్ శివన్నోళ్ల భాస్కర్ కూతురు సంధ్య, రంగారెడ్డి షాబాద్ మండలం చందన్ వెల్లి గ్రామానికి చెందిన కార్తీక్‌తో శుక్రవారం పరిగి పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో ఎంగేజ్ మెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .

ఈ కార్యక్రమానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ సమస్య... మా పరిష్కారం

- భూ భారతి రైతు సదస్సు.
- సద్వినియోగం పరుచుకోవాలి
- అడిషనల్ కలెక్టర్ లింగా నాయక్

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 6 :-** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టంలో ప్రజలు భూ సమస్యలు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగా నాయక్ రైతులకు సూచించారు శుక్రవారం తాండూరు మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భూభారతి చట్టాలతో భూ సమస్యలను పరిష్కారం అవుతాయని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగా నాయక్ అన్నారు రైతుల నుండి వచ్చే దరఖాస్తులను పరిశీలించారు రైతులకు భూములపై పూర్తి హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకు వచ్చిందని అన్నారు భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తరణ ఎచ్చుతగ్గులు, వారసత్వ భూములు, స్వభావం తప్పులు నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలులు సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్‌లు లేకపోవడం ప్రభుత్వ భూములను నవీకరించడం,సదా బైనమాల కేసులు, హద్దుల నిర్ధారణ,పార్ట్ బిలో చేర్చిన భూముల సమస్యలు





భూ సేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన విషయాలను రైతులకు సూచించారు. భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఇచ్చిన గడువు లోపు సమస్యలను పరిష్కరించాలన్నారు.

ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు మీ సమస్య తెలపండి మేము పరిష్కరిస్తామంటూ మీ గ్రామానికి మేము వచ్చామంటూ రైతుల నుండి సమస్యలు తెలుసుకున్నారు

ఈగ కాలికంగా రైతుల సమస్యలు ఉంటే వాళ్ళు లిఖితపూర్వకంగా వినతి పత్రం అందించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు భూభారతి చట్టం రైతుల కోసమే ప్రత్యేకంగా తీసుకు వచ్చిందని సూచించారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి, నాయకులు గోపాల్ రెడ్డి, యాదయ్య గౌడ్, నర్సింలు గౌడ్, యూసఫ్, గ్రామ పెద్దలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

- రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మెన్ ఆకునూరి మురళి
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు



విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశంలో రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మెన్ ఆకునూరి మురళి

**మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 06) :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ ప్రజాభిప్రాయం మేరకే విద్యాభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మెన్ ఆకునూరి మురళి అన్నారు. తెలంగాణ పబ్లిక్ పాఠశాలగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయుటకు పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, తీసుకోవాల్సిన నిర్ణయాలపై విద్యార్థుల తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ పబ్లిక్ పాఠశాలగా కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహాకారం అందిస్తుందని తెలిపారు. గ్రామస్థులంతా పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమీషన్ సభ్యులు జోష్నా, రాజారావు, జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు, ఎంఈవో రాందాస్, ఎంపీవో ఉమారాణి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు ఝాన్సి, రుబియాన, తుల్జారామ్, బిటిఎఫ్ రాష్ట్ర అద్యక్షుడు యాదగిరి, పిఆర్‌టీయూ మండల అద్యక్షుడు మొగిలి వెంకటేష్, యూటీఎఫ్ మండల కార్యదర్శి తుల్జారామ్, ఉపాధ్యాయులు సలీం, ఆనంద్ కుమార్, నారాయణ రెడ్డి, అనిత, మీనా, శివరాజ్, జంగయ్య , గ్రామ మాజీ కోఆప్షన్ సభ్యులు అశ్వాల బాల్‌రాజ్, సీఆర్‌పీలు జగదీష్, గిరీష్, గ్రామస్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుభరోసాపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

– నాగిల్ల మాజీ ఎంపిటిసి సురమల్ల సత్తయ్య

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 06):** అసెంబ్లి ఎన్నికలకు ముందు రైతుభరోసా పథకం ద్వారా రైతులందరికి ఎకరాకు 15వేల రూపాయల పెట్టుబడి సాయాన్ని అందిస్తామని హామిలిచ్చిన కాంగ్రెస్ తీరా అధికారంలోకి వచ్చాక రైతుభరోసాను ఎకరాకు 12వేల రూపాయలకే పరిమితం చేసి అనేక కొర్రిలతో రైతులందరికి చెల్లించలేక చేతులుదులుపుకున్న నాగిల్ల మాజీ ఎంపిటిసి సభ్యులు, బిఆర్‌ఎస్ సీనియర్ నేత సురమల్ల సత్తయ్య ఆరోపించారు. వానాకాలం పంటల సాగు ఆరంభమవుతున్న ప్రస్తుత తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికి పంటల పెట్టుబడి సాయం కింద ఇస్తామన్న ఎకరాకు 6వేల రూపాయల నిధులను వెంటనే విడుదల చేయడంతో పాటు భూ పరిమితి ఎన్ని ఎకరాల వరకు రైతుభరోసా చెల్లిస్తుందో ప్రభుత్వం స్పష్టతనివ్వాలని ఆయన కోరారు. ఈమేరకు శుక్రవారం మాడ్గుల మండలం నాగిల్లలో సురమల్ల సత్తయ్య మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం రెండు దఫాలుగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిచ్చినట్లు తెలిపారు. వానాకాలం , యాసంగి సీజన్ ఆరంభసమయంలోనే ఎకరాకు 5వేల రూపాయల చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రైతుబంధు నిధులు జమ చేసేదని తెలిపారు. రైతుభరోసాపై ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ స్పష్టత నివ్వకపోవడంతో పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాల కొనుగోలుకు అవసరమైన పెట్టుబడుల కొరకు ఆందోళనకు గరవుతున్నట్లు తెలిపారు. రైతుభరోసాపై ప్రభుత్వం స్పష్టతనిచ్చి వెంటనే రైతుల ఖాతాల్లోకి నిధులు విడుదల చేసి రైతులపట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మాజీ ఎంపిటిసి సురమల్ల సత్తయ్య కోరారు.




# త్యాగం, ఐక్యతకు సంకేతం బక్రీద్

**మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శుభాకాంక్షలు**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 6):** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈద్ అల్ అధా (బక్రీద్) పర్వదినం సందర్భంగా సమస్త ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. “త్యాగానికి, ఆత్మ నిబద్ధతకు ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర పర్వదినం సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని కోరుకుంటున్నాను. ప్రజలందరూ ఆనందంగా, శాంతితో ఈ పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను” అని ఆయన పేర్కొన్నారు.

# బక్రీద్ పండుగను ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకోవాలి

– పీస్ కమిటి సమావేశంలో కడ్తాల్ సి.ఐ గంగాధర్



పీస్ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న సి.ఐ గంగాధర్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 06): బక్రీద్ పండుగను ప్రజలంతా కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జరుపుకోవాలని కడ్తాల్ సి.ఐ గంగాధర్ కోరారు. హింధూ, ముస్లీం అన్న తేడా లేకుండ ఒకరికొకరు గౌరవించుకొని పండుగలను జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. బక్రీద్ పండున నేపథ్యంలో శుక్రవారం కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో సి.ఐ గంగాధర్ ఆధ్వర్యంలో పీస్ కమిటి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రజలంతా పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకొని పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి పాలాది ఆంజనేయులు ఇర్షద్, ఎస్.ఐలు వరప్రసాద్, చంద్రశేఖర్, పీస్ కమిటీ సభ్యులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అభిమానులు, నాయకుల సందడి మధ్య జన్మదిన శుభాకాంక్షల వెల్లువ**



**ఘట్కేసర్, జూన్ 6:**

బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన నివాసంలో ఉత్సాహంగా జరగ్గా, ఉదయం నుంచే శుభాకాంక్షల సందడి నెలకొంది. పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని మున్సిపాలిటీ చైర్మన్లు, బీజేపీ సీనియర్ నేతలు కూడా వ్యక్తిగతంగా వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘట్కేసర్ ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ..

“ప్రజల మధ్య మమకారంతో నిలిచే నేత సుదర్శన్ రెడ్డి. సేవా స్ఫూర్తితో ప్రజలకు అనేక విధాలుగా తోడుగా ఉన్నారు. ఆయన నేతృత్వం మేడ్చల్ నియోజకవర్గానికి ఎంతో అవసరం” అని కొనియాడారు. అభిమానుల ప్రేమాభిమానాలు ప్రతీ ఏడాది ఇలానే పెరుగుతుండటం గర్వకారణమని పలువురు కార్యకర్తలు పేర్కొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టు పాత్ర కీలకం

**: డాక్టర్ కనుసాలి అంజయ్య**





**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 06):** ఈనాటి సమాజంలో ఫార్మసిస్టులకు అనేక ఆవశ్యకతలు ఉన్నాయని ఆరోగ్యరంగ అభివృద్ధిలో వారి పాత్ర కీలకంగా ఉందని కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసెర్చ్ సెంటర్ సూపర్ ఇండెంట్ డాక్టర్ కనుసాలి అంజయ్య అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ లోని సంస్కృతి ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంజయ్య హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తూ, వారి భవిష్యత్తు ప్రయాణానికి శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త ఔషధ రూపకల్పనలో మినిమమ్ సైడ్ ఎఫెక్ట్స్ ఉన్న ఫార్ములేషన్ల రూపకల్పనకు నేడు అత్యధిక ప్రాధాన్యం ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఆరోగ్య సంరక్షణ, సురక్షితత తనిఖీలు, పరిపాలన, డేటా సేకరణ వంటి విభాగాలలో ఫార్మసిస్ట్ కోసం అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

విద్యార్థులు తగిన నైపుణ్యాలు, అనుభవం కలిగి ఉంటే, క్లినికల్, నాన్-క్లినికల్ విభాగాల్లో మంచి భవిష్యత్ సాధ్యమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సంస్థల చైర్మన్ శ్రీ ఎ.వి. రమణ రెడ్డి, డైరెక్టర్ డా. మల్లాడి రామకాంత్ రెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. కొండ శ్రవణ్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రొఫెసర్ జయశంకర్ బడి బాటను విజయవంతం చేయాలి...

**ప్రధానోపాధ్యాయురాలు స్వప్న రెడ్డి**



కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు, గ్రామస్తులు

**శామీర్ పేట, మేజర్ న్యూస్(జూన్06)**
ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమమును గ్రామస్తులు అందరూ కలిసి విజయవంతం చేయాలని లక్ష్మాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి రెడ్డి అన్నారు. శుక్రవారం మూడు చింతలపల్లి పురపాలక సంఘం లక్ష్మాపూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో 2025 26 సంవత్సరం గాను పాఠశాలలో గ్రామస్తులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం పై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.......
ప్రవేట్ పాఠశాలకు దీటుగా అన్ని సౌకర్యాలు పాఠశాలలో ఉన్నాయని, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫామ్, నాణ్యమైన అల్పాహారం మరియు మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. పోటీ ప్రపంచానికి దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బండి జగన్నాథం, మాజీ ఎంపిటిసి పారుపల్లి నాగరాజు, క్యాతం మధు కృష్ణ, క్యాసారం శ్రీనివాస్ చారి, జయల పాండు, ఎస్ జి టి సాయి ఐశ్వర్య, ఉపాధ్యాయురాలు కటికల అనిత, వినోద, అంగన్వాడీ టీచర్లు వీరమని, మంజుల మహిళా మండలి సభ్యులు లాస్య, నిరోషా, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# “ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి ప్రాధాన్యం”

- డా. సి ఉమా గౌరీ నేతృత్వంలో మల్కాజిగిరిలో ఉచిత దంత శిబిరం
- 110 మందికి మౌఖిక ఆరోగ్య సేవలు
- ఆర్మీ డెంటల్ కాలేజ్ వైద్య బృందం సేవలు





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 6):** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. సి ఉమా గౌరీ గారి ఆదేశాల మేరకు, “ఉన్నత భారత్” కార్యక్రమంలో భాగంగా జవహర్‌నగర్‌లో ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఒక రోజు ఉచిత ఓరల్/డెంటల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంటల్ సర్జన్ డా. పి వినోద్ అధ్యక్షతన నిర్వహించగా, ఆర్మీ డెంటల్ కాలేజ్‌కు చెందిన వైద్య నిపుణులు డా. మృణాళిని నేతృత్వంలోని ప్యారామెడికల్ బృందం సమర్థంగా సేవలందించింది. శిబిరంలో మొత్తం 110 మంది రోగులకు దంత మరియు మౌఖిక ఆరోగ్య సేవలు అందించారు.

**ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. ఉమా గౌరీ మాట్లాడుతూ ...**
“ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి ప్రాధాన్యం. ప్రతి పౌరుడికి ఆరోగ్య సేవలు చేరేలా ప్రభుత్వ పథకాలతో పాటు సాంకేతికతను వినియోగిస్తూ విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నాం. మౌఖిక ఆరోగ్యంపై అవగాహన పెంచడం, ముందస్తు చికిత్సల ద్వారా సమస్యల పరిష్కారమే లక్ష్యం” అని వివరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ ఉపజిల్లా వైద్య అధికారి డా. శోభా, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల నుంచి శిబిరానికి మంచి స్పందన లభించింది.

## మంబాపూర్, గొట్లపల్లిలో రెవెన్యూ సదస్సులు



పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ధరఖాస్తులు స్వీకరిస్తున్న డిప్యూటి తహశీల్దారు శ్రీనివాసులు

**పెద్దెముల్, మేజర్‌న్యూస్ (జూన్ 06):** రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి తహశీల్దారు శ్రీనివాసులు పేర్కొన్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్, గొట్లపల్లి గ్రామాల్లో శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సులు జరిగాయి. ఈసం దర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా రైతులు రెవెన్యూ సదస్సులో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సర్వేనంబర్లు మిస్సింగ్ ఉన్నా, భూమి విస్తీర్ణంలో తేడాలు ఉన్నా అన్నింటిని పరిష్కరిచేందుకు అవకాశవ మొయిందని చెప్పారు. కాబట్టి రైతులు ఈ అవకాశాన్నివ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సుల్లో భూములకు సంబందించి గొట్లపల్లిలో 1, మంబాపూర్లో 5 ధరఖాస్తులు వచ్చాయని డిప్యూటి తహశీల్దారు శ్రీనివాసులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి



పెద్దేముల్లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

**పెద్దెముల్, మేజర్‌న్యూస్ (జూన్ 06):** పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని ఎంఈవో నర్సిం గ్రావు పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దేముల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో అధికారులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞచేశారు. ఇందూరు పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించడం జరుగుతుందని చెప్పారు. పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తామని అన్నారు. ఉచితయూనిఫాం, మధ్యాహ్న భోజన సదుపాయాలు ఉంటాయని పేర్కొన్నారు. బడిఈడు కలిగిన ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు.

## నాగారంలో అథ్లెటిక్స్ శిక్షణ శిబిరం ముగింపు

**“క్రీడలు శారీరక-మానసిక దృఢత కలిగిస్తాయి”**
**- కమిషనర్ భాస్కర్ రెడ్డి**



విద్యార్థులతో కమిషనర్ భాస్కర్ రెడ్డి

**కీసర,మేజర్ న్యూస్ (జూన్ 6):** తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సమ్మర్ కోచింగ్ శిబిరాల్లో భాగంగా ఈ ఏడాది మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, డీవైఎస్వో గోపాల్ రావు ఆదేశాల మేరకు మే 1 నుంచి జూన్ 6 వరకు నాగారంలో అథ్లెటిక్స్ కోచింగ్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 10 మంది బాలికలు, 19 మంది బాలురు శిక్షణ పొందారు. శిక్షణా కార్యక్రమాన్ని అథ్లెటిక్స్ కోచ్ తిరుమలరావు సమర్థవంతంగా నిర్వహించారు. శిబిర ముగింపు కార్యక్రమానికి నాగారం మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి, వార్డు ప్రతినిధి ఆంజనేయుల గౌడ్, పీఈటీలు మనోహర్, భద్రం, భాస్కర్ చౌదరి, ప్రకాష్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**ముఖ్య అతిథి కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..**
“క్రీడలు శారీరకంగా, మానసికంగా విద్యార్థులను దృఢంగా చేస్తాయి. సమ్మర్ శిక్షణ శిబిరాల ద్వారా ఆసక్తి పెరిగి వారు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో మెడల్స్ సాధించే స్థాయికి ఎదగాలి” అని ఆకాంక్షించారు.

## నార్సింగిలో అనుమతులు లేని ఎస్సార్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు

**– లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు**

**– తక్షణమే చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు దుడ్డు ప్రణయ్**






గండిపేట్ మేజర్ న్యూస్ ( జూన్ 06 )నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోనినార్సింగ్ నుండి పుప్పాలగూడ ప్రధాన రహదారిలోని సర్వే నెంబర్ 248/9 స్థలంలో నిర్వహిస్తున్న ఎస్సార్ ఎడ్యుకేషనల్ అకాడమీ అనుమతుల్లేకుండానే జూనియర్ కాలేజీను నడిపిస్తున్నారని ఆరోపించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు దుడ్డు ప్రణయ్.ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని పేరుగాంచిన అకాడమీ అని మోసపూరిత ప్రకటనలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షితులను చేస్తున్నారని తెలిపారు . వాస్తవానికి ఈ అకాడమీకి రాష్ట్ర ప్రభుత్వం నుంచి గుర్తింపు లేదని తెలిపారు. గుర్తింపు లేకపోయినా ఎస్సార్ ఎడ్యుకేషనల్ అకాడమీ జూనియర్ కాలేజ్ అడ్మిషన్లు ఇస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడు తుందని మండిపడ్డారు. ఒక్కో విద్యార్థి నుండి 80,000 వేల నుండి 1,50,000 రూపాయల వరకు అధిక ఫీజులు వసూలు చేస్తోంది అన్నారు. ఇది విద్యా హక్కు చట్టం (ఆర్ టి ఈ), ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు పూర్తిగా విరుద్ధం అని తెలిపారు. ప్రజలను మోసం చేయడమే కాకుండా, యువత భవిష్యత్తుతో ఆటలాడే చర్యగా ఇది పరిగణించాలి కోరారు. ఈ అకాడమీపై వెంటనే విచారణ జరిపిగుర్తింపు లేకుండా నడుపుతున్న జూనియర్ కళాశాల ను నిషేధిత విద్యాసంస్థగా అధికారులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇలా చేయడం ద్వారా విద్యార్థులు వారి తల్లిదండ్రుల ను కాపాడిన వారు అవుతారని తెలిపారు.తల్లిదండ్రులు కూడా గుర్తింపులేని విద్యాసంస్థల మాయమాటలకు ఆకర్షితులు కాకుండా అన్ని అర్హతలు ఉన్న కళాశాలలో నే విద్యార్థులను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. కళాశాలలో చేర్పించే ముందు ప్రభుత్వం గుర్తింపు వివరాలు టి. ఎస్. బి. ఐ . ఇ .బోర్డు అనుబంధతను స్పష్టంగా పరిశీలించుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో ఇలాంటి అక్రమ కళాశాలల వ్యవహారం బయట పెడతామని ఉద్ఘాటించారు.

## కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 06): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట, మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో, ఎస్.కె.ఆర్ నివాసం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్‌నేత మసున విష్ణునేత, ఎస్‌కెఆర్ యువసేన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా సూధిని కొండల్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్‌చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, సూధిని అభిమానులు పాల్గొన్నారు.

### ఈనెల 14న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినీయోగం చేసుకోవాలి : మాడ్గుల సి.ఐ వేణుగోపాల్



మాడ్గుల, మేజర్ న్యూస్ (జూన్ 06): రాజీ మార్గమే రాజ మార్గ మని, క క్షిదా రులంతా ఆమ నగల్లు ప్రథ మశ్రేణి న్యాయమూర్తి స్వరూాం కాటం సమక్షంలో ఈనెల 14న నిర్వ హించే జాతీయ లోక్ అదాలత్ కార్య క్రమాన్ని సద్వినీయోగం చేసుకోవాలని మాడ్గుల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి. వేణుగోపాల్ కోరారు. క్షణికావేశంలో తగవులు పడి ఇబ్బంది పడుతున్నవారందరు పోలీసు కేసుల నుండి విముక్తి పొందేందుకు జాతీయ లోక్ అదాలత్ చక్కని అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం సి.ఐ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఈనెల 14న ఆమనగల్లు న్యాయస్థానంలో జరిగే జాతీయ లోక్ అదాలత్ వివరాలను వెల్లడించారు.

### ఆచారి పుట్టినరోజున మొక్కలు నాటిన బిజెపి నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 06): జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి 59వ జన్మదిన వేడుకలను శుక్రవారం మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఆర్కపల్లి 263 బూత్ బిజెపి అధ్యక్షులు బండ మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్, మండల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆచారి పుట్టినరోజును పురస్కరించుకొని గ్రామ రహదారుల వెంట వివిధ రకాల మొక్కలు నాటారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఆచారి జన్మదిన వేడుక ల్లో భాగంగా బిజెపి గ్రామకమిటి అధ్వర్యంలో ఆర్కపల్లి గ్రామపంచాయతిలో వారం రోజుల పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని బిజెపి నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిప్పల్ల యాదయ్య, కొల్కులపల్లి బిక్కు, ఆదిమల్ల గిరి, లక్ష్మణాచారి, ఏర్పుల సైదులు, గౌర శ్రీశైలం, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిది లబ్ధిదారులకు చెక్కు అందజేత

**మీర్‌పేట్ బిఆర్ఎస్ నాయకుల చేత చెక్కులు అందుకున్న బాధితులు**




బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 06): పలువురు పేదలకు వారి కుటుంబ సభ్యులు అనారోగ్యరీత్యా ఆసుపత్రిలో చేరి వైద్య సదుపాయ కోసం సీఎం సహా నిధి ఎంతో అవసరమని బి ఆర్ ఎస్ నాయకులు పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలువురు పేదలకు వారి కుటుంబ సభ్యులు అనారోగ్యరీత్యా ఆస్పత్రిలో చేరి వైద్య సదుపాయం పొంది ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా భరించలేనీ వారికి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సహాయ సహకారాలతో వర ప్రధాయ నిదిగా మారిన సీఎం సహాయనిది నుండి లబ్ధిదారులకు శుక్రవారం జిల్లెల్ గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు లబ్ధిదారులకు చెక్కులను బి ఆర్ ఎస్ నాయకుల చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఏ.భూపాల్ రెడ్డి, మేకల రవీందర్ రెడ్డి, బోక్క రాజేందర్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, సిద్దాల పద్మ అంజయ్య, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూర్ బాల్ రాజ్, మహిళా అధ్యక్షురాలు జమలాపూర్ సునీత బాలరాజు, విజయలక్ష్మి, నాయకులు, సాయి, సహదేవ్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులను సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్ కృష్ణయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 6) : భూసమస్యల పరిష్కారానికి గ్రామాల్లో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను రైతులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చేవెళ్ల, ఇబ్రహీంపల్లి వార్డులో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చి భూభారతి చట్టంపై అవగాహన కల్పించడంతో పాటు వివిధ కారణాలతో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూసమస్యల పరిష్కారానికి గ్రామాల్లో ఈనెల 20వ తేది వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఆయా గ్రామాల్లో నిర్వహించే సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, మాజీ వార్డు సభ్యులు రవీందర్‌గౌడ్, గ్రామస్థులు గుండాల రాములు, జగన్‌గౌడ్, నర్సింలు, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ పరామర్శ



మాడ్గుల, మేజర్ న్యూస్ (జూన్ 06): మాడ్గుల మం డలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన నర్సమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాద పడుతూ శుక్రవారం మృతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి నర్సమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబీకులను ఓదార్చి 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఏఎమ్‌సి మాజీ చైర్మన్ వెంట గ్రామస్థులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

### గడువులోపు పూర్తి చేయాలి...: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (జూన్ 6):
అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బొంరాస్ పేట్ మండలంలో కలెక్టర్ పర్యటించారు. బొంరాస్ పేట్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్ల పనులు, వివిధ అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుర్రి తాండ నుండి బొంరాస్ పేట్ వయా మెట్లకుంట వరకు నిర్మించే రోడ్డు, టేకుల గడ్డ తండా నుంచి ధారూర్ మండలం గురుదొట్ల గ్రామం వరకు, సలిందాపూర్ జెడ్పి రోడ్డు వయా మాలకుంట నుంచి ముద్దాయి పేట్ వరకు కలెక్టర్ పరిశీలించారు. జాతీయ రహదారి నుంచి చౌదర్ పల్లి రోడ్డు, కొత్తూరు నుంచి దేవనూర్, బొంరాస్ పేట్ మండల కేంద్రానికి రోడ్డు, మార్గ మధ్యలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. అదే విధంగా బురాన్ పూర్ లో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనుల్లో పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో అధికారుల పర్యవేక్షణతో పాటు వేగవంతంగా చేపట్టే దిశగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బురాన్ పూర్, బొంరాస్ పేట్ పాఠశాలలను సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. బురాన్ పూర్‌లో బడి బాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడుతూ బడి



ఈడు పిల్లలు ప్రతీ ఒక్కరూ పాఠశాలలో చేర్పించే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. కలెక్టర్ వెంబడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్ రెడ్డి, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతి రాజ్ ఇఇ సత్యనారాయణ రెడ్డి, డీఈ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# రంగురంగుల బ్రౌచర్లతో మభ్యపెట్టారు

## : సాకేత్ ప్రణామం వయోవృద్ధులు

**▸▸ రేరా కోర్టును ఆశ్రయిస్తే రేరా తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది : సాకేత్ ప్రణామం వయోవృద్ధులు ▸▸ సాకేత్ ప్రణామం సమస్యలపై నివాసితుల ఆందోళన ▸▸ పర్యావరణం,పరిశుభ్రత లేకుండా యాజమాన్యం ప్రవర్తిస్తున్నారు ▸▸ సరైన సెక్యూరిటీ లేకపోవడంతో అనేక దుర్ఘటనలు జరిగాయి ▸▸ 13 లోపు సాకేత్ ప్రణామం బిల్డర్ స్పందించకపోతే 14వ తేదీ శనివారం రోజు ధర్నా చేస్తాం**

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 6) :**
అద్భుతమైన సౌకర్యాలు కల్పిస్తున్న ఏకైక భవన నిర్మాణ సంస్థ సాకేత్ ప్రణామం అని రంగురంగుల బ్రౌచర్లతో మభ్యపెట్టి తమ చేత ఫ్లాట్లు, ఇల్లు చూపి కొనుగోలు చేయించి తమను మోసం చేశారని గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని సాకేత్ ప్రణామం అపార్ట్మెంట్, భూసత్వ విల్లాలలో ఫ్లాట్లు, ఇళ్లు కొనుగోలు చేసి నివాసం ఉంటున్న వయోవృద్ధులు, నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు వయోవృద్ధులు, నివాసితులు నేటి దినపత్రిక సూర్య ప్రతినిధులతో శుక్రవారం మాట్లాడుతూ పర్యావరణం,పరిశుభ్రత లేకుండా యాజమాన్యం ప్రవర్తిస్తున్నారని, సరైన సెక్యూరిటీ లేకపోవడంతో అనేక దుర్ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. సమస్యలపై న్యాయం కోసం రేరా కోర్టును ఆశ్రయిస్తే రేరా తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని సాకేత్ ప్రణామంలోని వయోవృద్ధులు తెలిపారు. రేరా కోర్టు తీర్పుకు అనుగుణంగా అరవై రోజుల్లో పెండింగులో ఉన్న పనులు పూర్తి చేయాల్సిన సాకేత్ ప్రణామం నత్త నడకన పనులు సాగిస్తుందని పేర్కొన్నారు. అసోసియేషన్ ను ఏర్పాటు చేసి నిర్వహణ బాధ్యత తమకు అప్పగించాలని కోరినా పట్టించుకోకపోవడంతో అపార్ట్మెంట్ లోని కొందరు సీనియర్ సిటిజన్లు ఫ్రెండ్స్ అసోసియేషన్ తో ముందుకెళ్లి రేరాకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన విషయం తెలుసుకున్న సాకేత్ ప్రణామం సంస్థ యాజమాన్యం తమకు అనుకూలంగా ఉండే వారితో కోపరేటివ్ సొసైటీ అసోసియేషన్ రిజిస్టర్ చేయించి పాలనా భాద్యతలు చేపట్టారు. కమిటీకి నిధులు ఇవ్వకుండా పర్యవేక్షణ మాత్రమే అప్పగించారని తెలిపారు. నగరంలో ఎక్కడా లేని విధంగా చదరపు అడుగుకు రూ.5 చొప్పున నిర్వహణ చార్జీలు వసూలు చేయడంతో నిర్వాసితులు ఆందోళన చేశారు. ఫలితంగా రూ.4 చొప్పున మాత్రమే చెల్లించాలని నిర్ణయించారు. కాగా వసూలు చేసిన సొమ్ముకు సంబంధించి జమా ఖర్చుల వివరాలు ఇవ్వలేదని ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ వల్లభేంద్ర రెడ్డి తెలిపారు. ఈ నెల 13 లోపు సాకేత్ ప్రణామం అపార్ట్మెంట్ బిల్డర్ స్పందించకపోతే 14వ తేదీ శనివారం రోజు ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు సురేఖ రాజ్ కుమార్, రామా రావు, శ్రీరామ్మూర్తి నాయుడు, రామకృష్ణ రాజు, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, రామారావు, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, డాక్టర్ వల్లభేంద్ర రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

**రేరా కోర్టు ఇచ్చిన తీర్పులోని అంశాలు :**
- వర్షపు నీరు లీకేజులు, విద్యుత్తు అంతరాయాలు, సీలింగ్ నిర్మాణంలో లోపాలు వంటి వాటిని 60 రోజుల్లోగా పరిష్కరించాలి
- ప్రతీ నెలా నిర్వహణా వ్యయం, జమా ఖర్చులు నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలి
- రక్షిత తాగునీటిని నిల్వచేసే విధంగా ఏర్పాట్లు చేయాలి
- నివాసితులకు సమీపంలో ధూళి చేరకుండా కొత్త నిర్మాణ పనులు



సమావేశంలో మాట్లాడుతున్న సాకేత్ ప్రణామం వయోవృద్ధులు

చేసుకోవాలి
- సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యం కోసం పెట్టిన క్లినిక్ లో వైద్యుడు అందుబాటులో ఉండాలి. వారితో చేసుకున్న ఒప్పంద పత్రాలను ప్రదర్శించాలి
- నిర్వాసితులకు నిర్వహణా బాధ్యత అప్పగించాలి. ఇప్పటికే ఉన్న ఫ్రెండ్స్ అసోసియేషన్ సమస్యలపై తమ నివేదికను విడుదల చేసే అవకాశం ఉంటుంది
- అసోసియేషన్ లో బిల్డర్ జోక్యం ఉండకూడదని వారు తెలిపారు

**క్యాంటీన్ కాస్ట్లీ : చంద్రశేఖర్ , ఎ- బ్లాక్**
ప్రమాణంలో క్యాంటీన్ కాంట్రాక్టర్ కి అకామడేషన్ ఫ్రీగా ఇచ్చాము. కరెంటు ఖర్చు , క్లీనింగ్ ఖర్చు మా మైంటెనెన్సు నుంచే చల్లిస్తున్నాము. అయినా బయట హోటళ్ల కంటే ఎక్కువ బిల్ వసూలు చేస్తున్నారు. బిల్డర్తో క్యాంటీన్ నిర్వాహకులు చేసుకున్న ఒప్పందం రహస్యంగా ఉంచారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించినందుకు నన్ను శత్రువుగా చూస్తున్నారు.

**ఇక్కడ వివక్ష ఉంది : సురేఖ రాజ్ కుమార్**
బిల్డర్ కులానికి చెందినవారు సాకేత్ లో ఆధిపత్యం వహిస్తున్నారు. ప్రణామం వెల్ఫేర్ కమిటీలో ప్రధాన బాద్యులందరూ వారే. వాళ్ల మాటే సాగుతోంది. స్వేచ్ఛా వాతావరణంలో ఎన్నికలు జరగలేదు.

**నిర్మాణంలో నాణ్యత లేదు : రామారావు , ఎ బ్లాక్**
లీకేజీలతో వర్షాకాలం ఇబ్బంది పడుతున్నాము. లోపల నడక దారి గుంతలుగా ఉంది. వర్షం పడితే బాటపై నీరు నిలిచి వాకింగ్ కుదరదు. కరెంటు పోయినపుడు జనరేటర్ , అడిగితే తప్ప ఆన్ చేయరు. చదరపు అడుగుకు నాలుగు రూపాయల చొప్పున చెల్లిస్తున్నాం. ఆ డబ్బంతా దేనికి ఖర్చు చేస్తున్నారో లెక్కలు చెప్పరు.

**పార్క్ లేదు : రాజు , బి- బ్లాక్**
ఫ్లాట్ కొన్నప్పుడు పార్క్ ఉందని అన్నారు. ఇప్పుడు ఆ పార్క్ విల్లాలకు చెందినదని అంటున్నారు. మేము పార్కులోకి వెళ్లకుండా ఇనుప గ్రిల్‌తో మూసేశారు. వాడిన నీటిని శుద్ధిచేసి టాయిలెట్ కి పంపిస్తున్నారు. కానీ అ నీటిని అపరిశుభ్రంగా ఖాళీ స్థలం లో పోస్తున్నారు.

**దోపిడీ జరిగినా దిక్కు లేదు : పూర్ణచంద్రశాస్త్రి**
ఒక రోజు సెక్యూరిటీ వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు కొట్టి పారిపోయారు. మరో రోజు ఒక వృద్ధురాలిని దుండగులు ఎత్తుకెళ్లారు. ఇటీవల రామదర్బార్‌లో బంగారం దొంగతనం జరిగింది. సొసైటీ వారు చర్యలు తీసుకోలేదు.



సరైన సెక్యూరిటీ లేక చోరికి గురైన సాకేత్ ప్రణామం వెల్నెస్ హబ్ లో ఏర్పాటు చేసిన సీతారాముల చిన్నపాటి ఆలయం

### త్యాగానికి, ఐక్యతకు చిహ్నం బక్రీద్ - ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( జూన్, 6):**



ఈద్ అల్ అధా (బక్రీద్) పర్వదినాన్ని పురస్కరించుకొని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
"త్యాగానికి, భక్తికి ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర పర్వదినం ప్రజలందరికి ఆనందాన్ని, శాంతిని, సమృద్ధిని తీసుకురావాలి. సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షిస్తున్నాను" అని ఎమ్మెల్యే మల్లారెడ్డి ఒక ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. ఈద్ వేడుకల సందర్భంగా అన్ని మతాల ప్రజలు కలిసి సంబురాలు జరుపుకోవాలంటూ ఆయన పిలుపునిచ్చారు.

## కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

▸ రైతుల నుంచి 58 దరఖాస్తుల స్వీకరణ ▸ తాసిల్దార్ భరత్



పూడూర్ మేజర్ న్యూస్ (జూన్ 06): రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ భరత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో 10, తిమ్మాపూర్ గ్రామంలో 5, తురక ఎన్కేపల్లి గ్రామంలో 43, మొత్తం 58 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సక్సెషన్, మిస్సింగ్ సర్వే నంబర్స్, డిఎస్ పెండింగ్, నిషేధిత జాబితా భూ విస్తరణలలో వ్యత్యాసాలు తదితర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని సత్వర న్యాయం పొందాలని సూచించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఒకేసారి మూడు నెలల కోట బియ్యం ఇస్తుండటంతో లబ్ధిదారులు బార్లు తీరారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిటి వెంకట, చారి ఎమ్మార్ఐ శ్రావ్య, నాయకులు ప్రభాకర్, కొత్తపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పాపిరెడ్డి, శంకరయ్య, పోచయ్య, రెవెన్యూ సిబ్బంది సంగీత, ఆనంద్, లవకుమార్, సి ఓ రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటను విజయవంతం చేయండి

### ఎంఈవో హబీబ్ అహ్మద్



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 06):**
ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలను,నాణ్యమైన విద్య గురించి అందరికీ తెలియజేసి విద్యార్థులను చేర్పించాలని మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్ కోరారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో జయశంకర్ నిర్వహించిన గ్రామ సభలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రచార కార్యక్రమంలో మాట్లాడారు.ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు, నాణ్యమైన విద్య గురించి అందరికీ తెలియజేసి విద్యార్థులను చేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఆముదాలగడ్డ ప్రధానోపాధ్యాయుడు తావుర్య నాయక్, ఉపాధ్యాయులు చీమ మహేష్, ప్రవీణ్, టిఎస్ యూటిఎఫ్ మండల అధ్యక్షుడు రమేష్, శైలజ, చైతన్య, శ్రీలత, మల్లేష్, అక్బర్, స్రవంతి, సువర్ణ, సిఆర్పి లు గాంగ్య నాయక్, మహిపాల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వీరసము ద్రంలో శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి, బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:7): మండల పరిధిలోని విరసముద్రం గ్రామములో శుక్రవారం నాడు గ్రామస్తులు అందరూ కలిసి శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి, బొడ్రాయి, ధ్వజ స్థంభం ప్రతిష్టాపన కార్యక్రమము జరిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ యువనయకులు మురళి కృష్ణ యాదవ్ లు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నియోజక వర్గ ము లో నీ ఏ గ్రామములో దేవాలయాల నిర్మాణాలలో, అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. శ్రీ గణపతి, శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి, శివలింగం, నంది, శ్రీ సీతారాముల, బొడ్రాయి, ధ్వజస్తంభం, నవగ్రహ, ఇత్యాది దేవతల ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ నీలమ్మ. నర్సింలు. మాజీ సింగిల్ విండో చైర్మెన్ పట్లోళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి. మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మిదిగడ్డా బాబు రావు. బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు పెద్ద కురువ మల్లేష్. బైరము పల్లి అంజయ్య. వాజ్రాలింగం. అందే బాద్రప్ప. అందే మహేష్. గోధుమ రాసి భీమయ్య. నర్సింలు. యాదయ్య. మురళి. వెంకన్న. నవీన్ పటేల్. గోపాల్. శ్రీనివాస్. ప్రభాకర్. శంకర్. చెందు గౌడ్. భాస్కర్ రామకృష్ణ. అయ్యగారు ప్రదీప్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుంజల్ పహాడ్. డి. గ్రామములో రెవెన్యూ సదస్సు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:7): మండల పరిధిలోని తుమ్మల పల్లి లో నీ జి. పి. లోని గుంజ అల్ పహాడ్ లో శుక్రవారం నాడు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సమావేశానికి స్థానిక రెవెన్యూ అధికారి మహేందర్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు ఎవ్వరూ ఒక్క దరఖాస్తు చేసుకోలేదని సీనియర్ అసిస్టెంట్ మహేందర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అజమ్ పటేల్. హైమధ్. రజాక్. బంగారు అంజయ్య. గొల్ల బాలయ్య. బాబా షరీఫ్. బంగారు మల్లయ్య. రెవెన్యూ శాఖా ధి కా రులు రామస్వామి. వెంకటేశ్. పద్మా. రాకేష్. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కన్నీరు పెట్టిస్తున్న ఎర్రమట్టి దందా

**వ్యవసాయం ఎలా చేసుకోవాలని గ్రామ రైతు ఆవేదన**



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 06) 5 : పోలం ఒడ్డును సైతం వదలకుండా ఎర్ర మట్టిని తవ్వేస్తున్నారు. రైతులకు సాగు చేసుకుని తమ జీవనాధారంగా వ్యవసాయం చేస్తు జీవించాలని ఇచ్చిన ప్రభుత్వ భూముల్లో కొందరు వ్యక్తులు అక్రమంగా అర్ధరాత్రి వేళ అధికారుల కండ్లు కప్పి ఎర్రమట్టి దందాకు తెరలేపారు. రైతులకు మాయమాటలు చెప్పి అరకొర చేతిలో పెట్టి ఎర్రమట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈఉదంతం శంషాబాద్ మండల్ పరిధిలోని మల్కారం గ్రామ రెవెన్యూ పరిధిలో ఈ దందాకు తెరలేపారు కొందరు అక్రమార్కులు. అర్ధరాత్రి వేళ ఎవరి కంట పడకుండా లారీల నిండా ఎర్ర మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తమ పొలం గట్టు సైతం వదలకుండా ఎర్రమట్టిని తవ్వేస్తున్నారని వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను అదే గ్రామానికి చెందిన పప్పి, ఉప్పరి బుచ్చయ్య అనే రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్ర మట్టి తరలించడం ద్వారా తమ పొలం గట్టును సైతం ధ్వసం చేస్తున్నారని దాని ద్వారా తాము వ్యవసాయం చేసుకోవడం చాలా ఇబ్బందికరంగా మారిందని వ్యవసాయం చేసే సమయంలో నాగలి ఎడ్లు సైతం తిరగడానికి ఎంతో కష్టపడాల్సి వస్తుందని నాగలికి అడ్డుగా ఎర్రమట్టి గుంతలు ఉండటంవల్ల ఎడ్లు సైతం మళ్లడం లేదని సదరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణమే రెవెన్యూ అధికారులు విచారణ చేసి మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# షాబాద్‌లో ఘనంగా బొడ్రాయి బోనాలు



షాబాద్ మేజర్ న్యూస్ ( జూన్ 06 ) : షాబాద్ మండల కేంద్రంలో బొడ్రాయి పండుగ సందర్భంగా శుక్రవారం ఉదయం బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్ర డప్పుదరువుల మధ్య, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, యువకుల కేరింతల మధ్య బోనాలతో బొడ్రాయి వద్ద బైలుదేరారు. వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు పండేలా చూడాలని గ్రామస్థులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తమ్మలి సుబ్రమణ్యేశ్వరీరమీందర్, వెంకట్యాదవ్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, అశోక్, నాయకులు జడల రాజేందర్ గౌడ్, చంద్రయ్య, రాము, గౌరీశ్వర్, సూరి, శ్రీనివాస్, రమేష్ తదితరులు.

# వివహవెడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్ 7): మండల పరిధిలోని గుట్టం పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్ద కూరువ నర్సింహులు కూతురి వివాహ వేడుకలలో భాగంగా శుక్రవారం నాడు కొందుర్గు లో నీ లక్ష్మి నరసింహ పంక్షన్ హాలులో పాల్గొన్నారు. ఈ వివాహానికి మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుట్టం పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గూడూరు పెద్ద రాంరెడ్డి. పెద్ద కురువా మల్లేష్. మాజీ ఎం పి టి సి పులిమధి గోపాల్. కొత్త కాపు పెద్ద శ్రీనివాస్ రెడ్డి. చిన్న శ్రీనివాస్ రెడ్డి. శంకరయ్య. అనంతయ్య గౌడ్. శంకరయ్య. మండల మాజీ సర్పంచుల సంగ ప్రసిడెంట్ మిది గడ్డ బాబు రావు. కే. సంజీవ రెడ్డి. జి. సంజీవ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# మేకల దొంగల రిమాండ్

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(జూన్:7)బీ మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామంలో బుధవారం నాడు అర్ధ రాత్రి సమయములో అక్రమంగా మేకలను తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆ గ్రామానికి చెందిన కొందరు అడ్డు పడి కారు లో తరస్తుండగ పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఎస్. ఐ కే. విజయ్ నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారణ జరిపి నా తరువాత శుక్రవారం నాడునిందితులను షాద్ నగర్ కోర్టుకు పంపించినట్టు ఎస్ ఐ విజయ్ తెలిపారు

# అందరు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 06) : బడిబాట కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సాత%శీ%రాయి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడిఈడు విద్యార్థులు అందరిని ప్రైవేటు పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు అందరిని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో కంప్యూటర్ విద్యను కూడా నేర్పించడం జరుగుతుందని (ఏఐ) అదేవిధంగా విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రానా శాతంరాయి ఉన్నత పాఠశాలకు 4 అదనపు తరగతి గదులు మరియు ప్రాథమిక పాఠశాలకు ఒక తరగతి అదనపు గదిని మరుగుదొడ్లు మరియు పెయింటింగ్ ను వేయుటకు దాదాపు 93 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. అందుకు సెక్రటరీకి పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పనుల మంజూరు విషయంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్రావు సహకారం మరువలేనిది వారికి పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. దాదాపు ఇప్పటివరకు 22 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో నమోదు కావడం చేసుకున్నారు. వీరిలో 8 మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాల నుంచి నమోదు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జల్పల్లి నరేందర్, దయానంద, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణయ్య. నరసింహారావు. లక్ష్యంనాయుడు సరిత.పల్లవి. అక్బర్. భీమయ్య లియాకత్ నవాజ్. ఉమాదేవి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఆచారి జన్మదిన వేడుకలు




ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 06) జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణ కేంద్రంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపు కొన్నారు. మండల కేంద్రం లోని బిజెపి పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ సమీపం వరకు కార్యకర్తలు,నాయకులు అభిమానులు ,బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సమీపంలో ఆచారి కి క్రేన్ సహాయం తో గజమాలవేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. అంతకుముందు ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు,మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు



ఆమనగల్ మాజీ జెడ్పిటిసి కండే హరి ప్రసాద్, నాగర్ కర్నూలు జిల్లా కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఝాన్సీ శేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, మాజీ కౌన్సిలర్స్ చెన్నకేశవులు, కృష్ణా నాయక్, బిజెపి మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీను, మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రం రెడ్డి, పాషా , మేడిశెట్టి శ్రీధర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, ఆమనగల్ మండలం బీజేవైఎం పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, కల్వకుర్తి అసెంబ్లీ



సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ఆమనగల్ మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షుడు నాగిళ్ల సందీప్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య, జానయ్య, విష్ణు చారి, రేవల్లి రాజు, రేవల్లి కృష్ణ, బైకని శ్రీను, సక్రు నాయక్, బాలు నాయక్, నాగార్జున రెడ్డి, భగవాన్ రెడ్డి, ఎర్రవొళ్ళు మహేష్, సిరి శ్రీశైలం, హిందూ శ్రీను, టిల్లు యాదవ్, శివరాం నాయక్, నరేందర్ రాథోడ్, జై రామ్, నరేష్ నాయక్, నందు రాథోడ్, సురేందర్ నాయక్ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 50 వేలు కొట్టేసిన ముగ్గురు కిలేడీలు



వృద్దుడిని చుట్టుముట్టి డబ్బులను కొట్టేస్తున్న ముగ్గురు మహిళలు (సిసి పుటేజ్ దృశ్యం)

**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 06)**: ఓ రిటైర్డ్ ఎంప్లయి (వృద్దుడు) దగ్గర ముగ్గురు కిలాడీ లేడీలు 50 వేలు కొట్టేసిన సంఘటన వికారాబాద్ పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే.. శుక్రవారం మద్యాహ్నం సమయంలో ధారూర్ మండల కెరెల్లి గ్రామానికి చెందిన పి. అనంతయ్య తండ్రి బాలయ్య (70) వికారాబాద్ లోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో 50 వేలు తీసుకున్నారు. అదే సమయంలో బ్యాంక్ ముందే ఉన్న ముగ్గురు కిలాడీ లేడీలు అతని వద్ద 50 ఉన్నట్లు గమనించారు. దీంతో ఎలాగైనా అతని వద్ద డబ్బులు కొట్టేయాలని పథకం వేశారు. ముగ్గురు కలిసి రెక్కి నిర్వహించారు. బ్యాంక్‌లో నుండి వృద్దుడు అనంతయ్య రాకపోకలను గమనించిన మహిలలు అతను ఎక్కడ వెళ్తే అక్కడ ఫాలో అయ్యారు. డబ్బులను బ్యాగ్‌లో పెట్టుకొని బ్యాంక్ నుండి బీజేఆర్ చౌరస్తా దగ్గర ఉన్న పవన్ కుమార్ ఆసుపత్రి పక్కన గల ఓ మెడికల్ షాప్‌కు వృద్దుడు వెళ్లాడు. ఆ ముగ్గురు మహిళలు కూడా బ్యాంక్ నుండి అతని ఫాలో అయ్యి మెడికల్ షాప్ వద్దకు వెళ్లారు. మెడికల్ షాప్‌కు వెళ్లి వృద్దుడు అనంతయ్య షాప్‌లో మందులు కొంటున్న సమయంలో ముగ్గురు మహిళలు అతనిని చుట్టుముట్టి బ్యాగులో ఉన్న 50 వేలు కొట్టేశారు. డబ్బులు తీసుకున్న మరుక్షణమే అక్కడి నుండే వారు పరారయ్యారు. అనుమానం వచ్చిన అనంతయ్య బ్యాక్‌లో చూడగా అందులో డబ్బులు లేకపోవడంతో ఆశ్చర్యానికి గురయ్యాడు. తన వద్ద నుండి డబ్బులను కొట్టేశారని సీసీ ఫుటేజ్ తో సహా వికారాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే పోలీస్‌లు పట్టణంలో ఉన్న ప్రధాన కూడలీల వద్ద సీసీ ఫుటేజ్‌లను పరిశీలిస్తే ఆ ముగ్గురు కిలాడి లేడీలు పట్టుబడే వారు. కాని పోలీస్‌లు సరైన సమయానికి స్పందించపోవడంతో ఆ మహిళలు పరారైనట్లు తెలుస్తుంది.

# దేవాలయం షాపింగ్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తా

- **భద్రేశ్వర స్వామి కృపతో అందరికీ మేలు జరుగుతుంది**
- **ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి**





**తాండూరు మేజర్ న్యూస్ :(జూన్ 6)** తాండూరు పట్టణంలో ఎంతో ప్రసిద్ధి గంచి ఉన్న శ్రీ భావిగి భద్రే శ్వ ర స్వామి వారి కృపతో అందరికీ మేలు జరుగుతుంది అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని స్వామి వారి అధీనంలోకొత్తగా నిర్మించానున్న షాపింగ్ కా ంప్లెక్స్ కు శుక్రవారం నాడు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయం కు సంబంధించి ఎన్నో ఏళ్లుగా సరిగా షాపింగ్ కంప్లెక్స్ లేక వ్యాపారాలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు అని, ఇప్పుడు వారి కల నెరవేరింది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్వామి వారి కృపతో అందరికీ మేలు జరుగుతుంది అని, కొత్త నిర్మాణం కోసం అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందిస్తా అని అన్నారు. అర్హులైన వారికి దుఖ నాలు ఇవ్వాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ను టెంపుల్ చెర్మన్ పటేల్ కిరణ్ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో టెంపుల్ చెర్మన్ పటేల్ కిరణ్, మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, రవి గౌడ్, నర్సిములు, బంటు వేణుగోపాల్, తో పాటు ఆలయ కమిటీ మెంబర్స్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఇష్టానుసారంగా అలియాబాద్ పురపాలక సంఘం వార్డుల విభజన

**కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన గండికోట కుమార్**



కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న గండికోట కుమార్

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 06):**
అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని 9 వార్డ్ అలియాబాద్ వడ్డెర బస్తి, లక్ష్మీ నగర్, గ్లోబల్ సిటీ అదే విదంగా డివిఎన్ఆర్, హెచ్‌బిఎల్.. 9 వ వార్డ్ గా విభజన చేశారు.. కానీ ఆ వార్డులో ఉన్న ఓటర్లు మొత్తం కూడా 19 వార్డ్ లో ఉన్నారు.. కావున విలేజ్ మ్యాప్ ప్రకారం సర్వే చేసి ఏ వార్డుకు సంబంధించిన వ్యక్తులను ఆ యొక్క వార్డులో చేర్చాలని, అలియాబాద్ పురపాలక సంఘం కమిషనర్ కు గండికోట కుమార్ వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....
ఒకే ప్రాంతం అయినా అలియాబాద్ వడ్డెర బస్తికి ఆనుకొని ఉన్న ఆనంద్ నగర్ కాలనీని అలియాబాద్ వార్డులో కలపాలని విజ్ఞప్తి చేశారు.. ఎందుకంటే వడ్డెర బస్తి ఆనంద్ నగర్ కాలనీలు కలిసి ఉంటాయి.. వార్డుల విభజనలో భాగంగా ఆనంద్ నగర్ కాలేనీ, లాల్ గాడి మలక్ పేట్ 16 వార్డులో కలిపినారు. అలా కాకుండా ఆనంద్ నగర్ కాలనీ, వడ్డెర బస్తి, డివిఎన్ఆర్ ఒక వార్డ్ గా చెయ్యాలని అన్నారు. అలియాబాద్ ను పురపాలక సంఘంగా ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సొంతింటి కల సాకారం...

**మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నరసింహులు యాదవ్

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 06):** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదోడి సొంతింటి కల సహకారం అవుతుందని ఏఎంసీ ఛైర్మన్ నరసింహులు యాదవ్ అన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి పురపాలక సంఘం కొల్తూరు లో 30 ఇందిరమ్మ ఇండ్లకు, అలియాబాద్ పురపాలక సంఘం లాల్ గడి మలక్ పేట లో 32 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.
**ఈ సందర్భంగా నరసింహులు యాదవ్ మాట్లాడుతూ.....**
ప్రతి పేదోడి సొంతింటి కల నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, పురపాలక సంఘం నాయకులు నల్ల శిల్పా యాదగిరి, అనంతరెడ్డి, జైపాల్ రెడ్డి, కొండా నర్సిములు, వెంకటేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, తిరుపతి రెడ్డి, కిసరి భాను చందర్, నవీన్ చారి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం...

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానంద్ రెడ్డి



వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 06): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానంద్ రెడ్డి తెలిపారు. వికసిత్ భారత్ అమృత కాలం సేవ సూపరిపాలనకి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రధాన మంత్రి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని ద్యాచారం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.....ప్రధాని మోడీ తన 11 సంవత్సరాల కాలంలో అనేక పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. మన దేశ అభివృద్ధిని చూసి ఇతర దేశాలు మన దేశంలో పెట్టుబడి పెట్టడానికి పోటీ పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, గోపాల్, శ్రీశైలం, యాదయ్య, లింగం, రవీందర్ చారి, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రేణుక ఎల్లమ్మ జాతర..



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 6:-**
తాండూరు మండల పరిధిలోని కొట్లాపూర్ గ్రామ శివారులో వెలసిన రేణుక ఎల్లమ్మ జాతర కొనసాగుతోంది శుక్రవారం వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం డప్పు వాయిదాలతో భక్తులు బోనాలతో ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేసి అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి తీర్చుకున్నారు కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి వివిధ గ్రామాల నుండి భక్తులు వచ్చి తమ కోరికలు తీర్చే అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ నవీన్ కుమార్ ఏవో శేఖర్ గౌడ్, మాజీ ఛైర్మన్ సందీప్ రెడ్డి మాజీ సర్పంచ్ సాయిలు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, పిఎసిఎస్సి డైరెక్టర్ వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు, బైండ్ల రాజు, లాలయ్య గౌడ్, లాల్య నాయక్, చెవిటి లక్ష్మి, ఈశ్వరమ్మ, పెద్దింటి శాంతప్ప, గుడి పంతులు, అటెండర్ రవి పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం.....



కళ్యాణంలో పాల్గొన్న విశ్వకర్మ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ చారి దంపతులు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 06)**
మేడ్చల్ జిల్లా మూడు చింతల పల్లి పురపాలక సంఘ కేంద్రంలోని శ్రీ శ్రీమ ద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 9వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం పురపాలక సంఘ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నర్సింలు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి నాయకులు బండి జగన్నాథం,కీసరి నర్సింలు, కటికల వైద్యనాథ్, బాలకృష్ణ చారి, నవీన్ చారి, జానీ చారి, వెంకటేష్ చారి,మూడు చింతల పల్లి విశ్వకర్మ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి రెవెన్యూ సదస్సు

- ఈ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- బంటారం ఎమ్మార్వో విజయ్ కుమార్ మరియు డిప్యూటీ ఎమ్మార్వో విజయ్ కుమార్



**బంటారం మేజర్ న్యూస్ (జూన్ 06)ః**
భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని బంటారం ఎమ్మార్వో విజయ్ కుమార్, డిప్యూటీ ఎమ్మార్వో మహేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రొంపల్లి, మంగ్రాస్ పల్లి, గ్రామాలలో రెండు బృందాలుగా భూ భారతి రెవిన్ సదస్సు నిర్వహించారు. ఎమ్మార్వో విజయకుమార్ బృందం మంగ్రాస్ పల్లిలో సీనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్. జూనియర్ అసిస్టెంట్ అనిత. జూ. అసిస్టెంట్ శివయ్య రికార్డ్ అసిస్టెంట్ హనుమంతు, కంప్యూటర్ సిబ్బంది మంగ్రాస్ పల్లి లో నిర్వహించారు. అదేవిధంగా డిప్యూటీ ఎమ్మార్వో మహేష్ కుమార్ బృందం రొంపల్లిలో గిద్దవర్ రాంగో పాల్, జూ.అసిస్టెంట్ శ్రీనివాస్, రికార్డు అసిస్టెంట్, హర్షిద రాజు తదితరులు రొంపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎమ్మార్వో మహేష్ కుమార్ మాట్లాడుతూ... భూ సమస్యలు పాత ధరణి సమస్యలు ఏవైనా ఉంటే దరఖాస్తులు స్వీకరించి భూ సమస్యల గురించే భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రొంపల్లిలో మాజీ సర్పంచ్ కె వీరప్ప. రాధాకృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ భర్త కోట సంగమేశ్వర్ రొంపల్లి గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల చదువులు కొనేదెలా...!

- ప్రీ ప్రైమరీకి రూ.70వేల పైమాటే
- ప్రతి ఏడాదీ పెరిగిపోతున్న ఫీజులు
- వేలల్లో వసూలు చేస్తున్న ప్రైవేటు బడులు
- నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ దందాలు
- తల్లిదండ్రులపై భారం
- విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ ఆగ్రహం

మరో పది రోజుల్లో పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. తల్లిదండ్రులకు పాఠశాలల నుంచి ఫోన్లు వస్తున్నాయి. "మీ పిల్లల ఫీజులు చెల్లించండి.. యూనిఫాం, బుక్స్ వచ్చాయి. యాప్లు ఇన్స్టాల్ చేసుకోవాలి. డబ్బులు చెల్లించి వాటిని తీసుకొండి" అంటూ చెబుతున్నారు. అంతేకాదు ఫస్ట్ టర్మ్ ఫీజు స్కూల్ ప్రారంభం రోజునే చెల్లించాలని షరతులు విధిస్తున్నారు.




**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 6) :**
మరో పది రోజుల్లో పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. తల్లిదండ్రులకు పాఠశాలల నుంచి ఫోన్లు వస్తున్నాయి. మీ పిల్లల ఫీజులు చెల్లించండి.. ఇక గతంలో ఫీజు బకాయిలు ఉన్న పేరేంట్స్కు మరో స్కూల్ చూసుకోండి అంటూ బెదిరిస్తున్నారు. చదువులు చెప్పే పాఠశాలలు ఇప్పుడు డబ్బులు వసూలు చేసే వ్యాపార కేంద్రాలుగా మారాయంటూ విద్యార్థి సంఘాలు, పేరేంట్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకే తరగతి చదువుకు సెక్షన్ల పేర్లు పెట్టి.. అదనపు సిలబస్ లు బోధిస్తామంటూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**లక్షలపైనే దృష్టి..! :**
పాఠశాల అంటే చదువుల తల్లి కొలువుండే ప్రదేశంగా అందరూ భావిస్తుంటారు. భావి భారత పౌరులను సన్మార్గంలో నడిచేల తీర్చిదిద్దే వేదికలు అవి. కానీ ఇప్పుడు మేడ్చల్ మండలంలో పాఠశాలలు వ్యాపార కేంద్రాలుగా మారాయి. ఎంత ఫీజు ఎక్కువగా ఉంటే అంత మంచి స్కూల్ నిర్వహిస్తున్న పరిస్థితులు దాపురించాయి. మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఎల్కేజీకి రూ.25 వేలు ఉండగా.. ఇదే ఎల్కేజీకి మరో స్కూల్లో రూ.70 వేలు ఉంది. ఎల్కేజీ నుంచి పదో తరగతి వరకు ఏ స్కూలైన ఏడాది చదువుకు రూ.లక్షకు పైగా తల్లిదండ్రులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉంది. కనీసం నోటీసు బోర్డుపై ఏ క్లాస్కు ఎంత ఫీజు వసూలు చేస్తామో కూడా తెలపకుండా వారికి నచ్చినట్టుగా ఫీజులు వాళ్లే నిర్ణయించేస్తున్నారు. మేడ్చల్ పట్టణంలోని పాఠశాలల్లో ఎల్.కే.జీకి వసూలు చేస్తున్న ఫీజులు.. ఇంజీనీరింగ్, మెడిసిన్, డెంటల్ కాలేజీలు ఫీజులతో సమానంగా కొన్ని కార్పొరేట్ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీకి రూ.70 వేల నుంచి రూ.1.20 లక్షలు వసూలు చేస్తున్నారు. ఫీజుల కట్టడిపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఎలాంటి నియంత్రణ ఉండకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది.

**విద్యా శాఖ అధికారులు పర్యవేక్షణేదీ :**
అంతర్జాతీయ ప్రమాణాలు అని చెప్పుకుంటున్న పాఠశాలల్లో ప్రమాణాలు సాధారణ పాఠశాలల మాదిరిగానే ఉంటున్నాయని విద్యావేత్తలు స్పష్టం చేస్తున్నారు. చాలా విద్యాసంస్థలు ఇంటర్నేషనల్ స్కూళ్ల పేరుతో రాజ్యమేలుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకున్నా దర్జాగా బోర్డులు తగిలించుకొని దందా చేస్తున్నాయి. అయినప్పటికీ విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమే కాకుండా కనీసం పర్యవేక్షణ కూడా చేయకపోవడంతో ప్రైవేట్ వ్యవస్థ ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నేతలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేట్ స్కూళ్ల దోపిడీకి అడ్డుకట్టవేయాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి : దోమ మండల విద్యాధికారి వెంకట్



**దోమ మేజర్ న్యూస్ (జూన్ 06):**మండలస్థాయి అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, చైర్మన్లు , పంచాయతీ కార్యదర్శులకు ,అంగన్వాడీ టీచర్లకు బడి బాట కార్యక్రమంలో భాగంగా సమావేశాన్ని దోమ విద్యాధికారి వెంకట్ దోమ మండల రైతు వేదికలో నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం రోజు వారీగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల సంఖ్య ని పెంచాలన్నారు. పాఠశాలలో సాంకేతికపరికరాలు డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య ఇవ్వాలన్నారు. అందరి సహాయసహకరాలతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ను పెంచాలన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్యాతితిగా హాజరైన దోమ ఎంపీడీవో పి. గ్యామానాయక్ మాట్లడుతు మండలం లోని అన్ని పాఠశాలలు విద్యార్థుల సంఖ్య పెంచి విద్యార్థులందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,అలాగే యూనిఫామ్ 12లోపు ఇవ్వాలన్నారు.బడి బాట కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులకు , అంగన్వాడీ టీచర్లు, చైర్మన్ లు ,పాఠశాల ఉపాధ్యాయులు అందరూపాల్గొని విద్యార్థులసంఖ్య ను పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, లాల్య నాయక్, బాబుచంద్, నందకిశోర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులు ఆరోగ్యంపై శ్రద్ద వహించాలి

- మున్సిపల్ డిఈ రాకేష్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డిఈ రాకేష్ రెడ్డి

**వికారాబాద్, మేజర్న్యూస్ (జూన్06)ః**
మున్సిపల్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణతో పాటు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ డిఈ రాకేష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ కార్యాల యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... మున్సిపల్లో నిర్వహించే మెడికల్ క్యాంప్ను ప్రతి ఒక్కరు వినియోగిం చుకోవాలని తెలిపారు. ఉద్యోగులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలి పారు. అధికారులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలకు సరైన విధంగా మెరుగైన సేవలు చేసేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ ఏసుదాసు, ఇన్విరాల్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు జన్మదిన వేడుకలు



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 06):**
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు జన్మదిన వేడుకలు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గూడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రహాలరావుని శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పరిగి నియోజకవర్గ ఇంఛార్జ్ మారుతీ కిరణ్ బూనేటి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్, మాధవ రెడ్డి, శివరాజ్, ఘనపురం వెంకటయ్య గారు, పాండు గౌడ్ గారు, కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,





కేఎల్ఆర్ వెంచర్లోని శివాజీ విగ్రహం సమీపంలోని ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో చికెన్ న్యూడిల్స్ తిని అనారోగ్యానికి గురైన జయంతి అనే మహిళ కాళ్లు, చేతులు